జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ || బుధవారం 05, ఫిబ్రవరి 2025 || ఎడిటర్ : మార్తి సుబ్రహ్మణ్యం



## ఉగాది నుంచి పీ4 విధానం అమలు

- పీ4 విధానంపై ప్రజల నుంచి అభిప్రాయాల సేకరణకు పోర్టల్
- ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు

**అమరావతి:** పేదరిక నిర్మూలనకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదించిన పీ4 విధానాన్ని ఉగాది పండుగ నుంచి ప్రారంభిచనున్నట్లు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తెలిపారు. పీ4 విధానం ద్వారా సమాజంలో ఆర్థికంగా అగ్రస్థానంలో ఉన్న 10 శాతం మంది... అట్టడుగున ఉన్న 20 శాతం మందికి చేయూతనివ్వడం ద్వారా మంచి ఫలితాలు సాధించవచ్చని సీఎం అన్నారు.

మిగతా.. 2లో

## ఇట్లు.. సిపాయి సుబ్రమణ్యం!

- వైసీపీ ఎమ్మెల్సీ సిపాయి సుబ్రమణ్యం కిడ్నాప్ అంటూ వైసీపీ గత్తర
- తిరుపతి డిప్యూటీ మేయర్ ఎన్నికలో సిపాయిని కిడ్నాప్ చేశారంటూ వైసీపీ ఆరోపణ
- ఎస్ఈసీకి ఫిర్యాదుల వెల్లువ
- నేను కిడ్నాప్ కాలేదంటూ వీడియో విడుదల చేసిన ఎమ్మెల్సీ సిపాయి
- అనారోగ్యంతో ఆసుపత్రిలో చేరానంటూ వివరణ
- పరువు పోగోట్టుకున్న వైసీపీ
- కిడ్నాప్ కథ బూమెరాంగ్

(మార్తి సుబ్రహ్మణ్యం)



వైసీపీ వ్యూహం వికటించింది. తమ పార్టీకి చెందిన ఎమ్మెల్సీని టీడీపీ నేతలు కిడ్నాప్ చేశారంటూ ఉదయం నుంచి సాయంత్రం వరకూ ఊదరగొట్టిన వైసీపీ మీడియా, ఎస్ఈసీకి ఫిర్యాదు చేసిన వైసీపీ నేతల పరువు పోయింది. ఆ పరువు తీసింది మరెవరో కాదు. ఎవరైతే కిడ్నాప్ అయ్యారంటూ గత్తర చేశారో, ఆ ఎమ్మెల్సీనే తెరపైకి వచ్చి.. నన్నెవరూ కిడ్నాప్ చేయలేదని చెప్పి, వైసీపీ గాలి తీసిన వైనంతో వైసీపీ అడ్డంగా బుక్కయింది. ఫలితంగా వైసీపీ వ్యూహం బూమెరాంగయింది.

తిరుపతి డిప్యూటీ మేయర్ ఎన్నికల అనేక మలుపులు తిరిగి, చివరికి ఎన్నికతో సుఖాంతమయింది. ఆ ఎన్నికలో టీడీపీ అభ్యర్థి విజయం సాధించారు. దానికంటే ముందు ఎన్నిక రాజకీయ రసకందాయలో పడింది. వైసీపీ క్యాంపు రాజకీయాలు నడిపినా, ఆ పార్టీ తమవారిని కాపాడుకోలేకపోయింది. ఈ మధ్యలో వైసీపీ ఎమ్మెల్సీ సిపాయి సుబ్రమణ్యంను.. టీడీపీ కిడ్నాప్ చేసిందని వైసీపీ మీడియా హోరెత్తించింది. రాష్ట్రంలో తాలిబన్ల పాలన నడుస్తోందని ఆరోపించింది.


మాజీ ఎమ్మెల్యే భూమన కరుణాకర్‌రెడ్డి అయితే మరో అడుగుముందుకేసి, తిరుపతి డిప్యూటీ మేయర్ ఎన్నికలో ప్రజాస్వామ్యం ఖూనీ అయిందికాబట్టి, రాష్ట్రంలో రాష్ట్రపతి పాలన విధించాలన్న విచిత్రమైన డిమాండ్‌కు తెరలేపారు. కిడ్నాప్ అయిన తమ ఎమ్మెల్సీ సిపాయిని రక్షించాలని వైసీపీ నేతలు ఎస్ఈసీ వద్దకు పరుగులు తీసి వినతిపత్రం సమర్పించారు.

ఆ తర్వాత కొద్దిసేపటికి.. ఎవరైతే కిడ్నాపునకు గురయ్యారని ఆరోపించారో.. అదే ఎమ్మెల్సీ సిపాయి సుబ్రమణ్యం ఒక వీడియో విడుదల చేశారు. తనను ఎవరూ కిడ్నాప్ చేయలేదని, తనను ఎవరూ బెదిరించలేదని వీడియో విడుదపల చేయడంతో, వైసీపీ పరిస్థితి కుడితలోపడిన ఎలుకమాదిరి అయింది.

తాను అనారోగ్యంతో ఆసుపత్రిలో చేరి చికిత్స చేయించుకుంటున్నందున, తన గురించి ఎవరూ ఆందోళన చెందవద్దని ఆయన పిలుపునిచ్చారు. దానితో ఎమ్మెల్సీ సిపాయి కిడ్నాప్ అయ్యారన్న.. వైసీపీ సిపాయిల కట్టుకథ కంచికిచేరినట్లయింది.

# వ్యాపారులపై వేధింపులు వద్దు

- సరికొత్త విధానాలతో రాష్ట్ర ప్రభుత్వ ఆదాయాలు పెంచండి
- పన్ను ఎగవేతలు ఉండకూడదు...అలా అని వ్యాపారులపై వేధింపులు వద్దు
- ఆదాయార్జన శాఖల్లో పనితీరు మెరుగుపడాలి....ఫలితాలు కనిపించాలి
- అధికారులకు ముఖ్యమంత్రి చంద్రబాబు నిర్దేశం



**అమరావతి:** వైసీపీ ప్రభుత్వ హయాంలో ఆర్థికంగా కుదేలైన రాష్ట్రం మళ్లీ కోలుకుని అభివృద్ధి చెందాలంటే ప్రభుత్వంలోని ఆదాయార్జన శాఖలు ఉత్తమ ఫలితాలు రాబట్టాలని సీఎం చంద్రబాబు అన్నారు. రాష్ట్ర ఖజానాకు రాబడులు పెంచేందుకు సరికొత్త ఆలోచనలు చేయాలని సీఎం చెప్పారు. రాష్ట్రాన్ని ఆర్థిక కష్టాల్లోంచి బయట పడేసేందుకు సమర్థవంత చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.

సాధారణ పనితీరుతో, సాధారణ లక్ష్యాలతో రొటీన్‌గా పనిచేస్తే ఫలితాలు రావని...వినూత్న ఆలోచనలతో పనిచేయాలని సీఎం అన్నారు. టెక్నాలజీ వాడకం ద్వారా రెవెన్యూ ఆర్జనలో లోపాలను సరిదిద్ది ఆదాయం పెంచాలని సిఎం సూచించారు.

వాణిజ్య పన్నుల విభాగంలో పన్ను ఎగవేతలపై అధికారులు చెప్పిన అంశాలపై సిఎం మాట్లాడుతూ....ఏ ఒక్కరూ పన్ను ఎగవేతకు పాల్పడకుండా చూడాలన్నారు. అలా అని వ్యాపారులను వేధింపులకు గురి చేయవద్దని సిఎం సూచించారు. వనరులు, ఆదాయ వృద్ధిపై ముఖ్యమంత్రి మంగళవారం సచివాలయంలో సమీక్ష నిర్వహించారు.

### ఇప్పటికే గాడిన పడాలి

సంక్షేమ కార్యక్రమాలకు, అభివృద్ధి పనులకు ఆర్థిక వనరులు ఎంతో కీలకమని...దీన్ని దృష్టిలో పెట్టుకుని రోజువారీ ప్రోగ్రెస్ చూపేలా ఆదాయార్జన శాఖల్లో అధికారులు పనిచేయాలని సిఎం సూచించారు. గత ప్రభుత్వ విధానాలతో ప్రజల జీవన ప్రమాణాలు పడిపోయాయని....ఆదాయం కోసం ప్రజలపై అదనంగా భారం మోపలేమని... ఆదాయార్జనలో మరింత మెరుగైన ఫలితాలు సాధించడం మినహా మరొక మార్గం లేదని సిఎం అన్నారు.

కేంద్రం నుంచి నిధుల విషయంలో నిరంతరం సంప్రదింపులు జరుపుతున్నానని, 16వ ఆర్థిక సంఘం ఛైర్మన్ అరవింద్ పనగారియాను కలిసి గంటా 45 నిమిషాల పాటు రాష్ట్ర ఆర్థిక పరిస్థితి వివరించానని, ఈ తపనంతా రాష్ట్రం కోసమేనని సిఎం అన్నారు. అధికారులు కూడా దీన్ని అర్థం చేసుకుని పనిచేయాలని సిఎం సూచించారు.

### రాష్ట్ర రెవెన్యూ ఆదాయం అంచనా రూ.1,02,154 కోట్లు

రెవెన్యూ రాబడులపై అధికారులు సీఎంకు ప్రజెంటేషన్ ఇచ్చారు. 2023-24 సంవత్సరానికి వాణిజ్య పన్నుల విభాగంలో మొత్తం రూ.41,420 కోట్లు రాగా...ఈ ఏడాది ఇప్పటి వరకు రూ.41382 కోట్ల ఆదాయం వచ్చింది. ఈ విభాగంలో ఫిబ్రవరి, మార్చి నెలల్లో వృద్ధి ఉంటుందని అధికారులు తెలిపారు. అదే విధంగా గతేడాదితో పోల్చితే నూతన ఎక్సైజ్ విధానం కారణంగా ఈ శాఖలో ఆదాయం పెరుగుతుందని అధికారులు వివరించారు.

మైనింగ్ శాఖలో ఇప్పటి వరకు అనుకున్న స్థాయిలో రెవెన్యూ పెరగలేదని అధికారులు వివరించారు. కోర్టు కేసుల పరిష్కారం, అనుమతుల మంజూరు వంటి చర్యల ద్వారా మైనింగ్ శాఖలో ఆదాయాన్ని పెంచాలని సిఎం అన్నారు. రాష్ట్రానికి ఉన్న మైనింగ్ వనరుల దృష్ట్యా...ఈ విభాగంలో అత్యధిక ఆదాయం రావాలని సిఎం అన్నారు.

2024-25 ఆర్థిక సంవత్సరానికి వ్యాట్, జీఎస్టీ, ఎక్సైజ్, వృత్తి-వాణిజ్య పన్నుల ద్వారా వచ్చే ఆదాయం స్వల్పంగా పెరుగుతుందని అధికారులు అంచనా వేశారు.

మొత్తమ్మీద 2024-25 ఆర్థిక సంవత్సరంలో రాష్ట్ర ప్రభుత్వ రెవెన్యూ రూ.1,02,154 కోట్లు ఉండొచ్చని అధికారులు అంచనా వేశారు. ఆదాయార్జన విషయంలో ఇకపై ఎప్పటికప్పుడు సమీక్ష చేస్తానని... అధికారులు శాఖలను బలోపేతం చేసుకుని ఫలితాలు చూపాలని సిఎం చంద్రబాబు అన్నారు. ఈసమీక్షలో ఆర్థికశాఖా మంత్రి పయ్యావుల కేశవ్‌తో పాటు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# బీసీలకు 42 శాతం సీట్లు ఇస్తాం..

- అన్ని పార్టీలూ బీసీలకు 42 శాతం సీట్లు ఇవ్వాలి
- సర్వేలో పాల్గొనని వారికి మైకు ఇవ్వొద్దు
- సర్వేకి కేటీఆర్, హరీష్‌రావు భయపడ్డారు
- అందుకే సర్వేలో పాల్గొనలేదు
- దేశానికి ఆదర్శం కులగణన
- ఈ ఘనత రాహుల్‌గాంధీదే
- సామాజిక, ఆర్థిక, ఉపాధి, విద్య రాజకీయ మరియు కుల సర్వే- 2024 నివేదికను అసెంబ్లీలో ప్రవేశపెట్టిన ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి
- కుల సర్వే- 2024 నివేదిక అసెంబ్లీలో ప్రవేశపెట్టిన సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



**హైదరాబాద్:** తెలంగాణలో రాజకీయంగా, స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం సీట్లు కేటాయిస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించారు. అన్ని రాజకీయ పార్టీలు కూడా బీసీలకు 42 శాతం సీట్లు కేటాయించాలని విజ్ఞప్తి చేశారు.

కుల సర్వేను మొత్తం నాలుగు భాగాలుగా విభజించినట్లు తెలిపారు. వాటిలో మొదటి మూడు భాగాలను సభలో ప్రవేశపెడుతున్నామని ఆయన పేర్కొన్నారు. నాలుగో భాగంలో పౌరుల వ్యక్తిగత సమాచారం ఉన్నందున, వ్యక్తిగత గోప్యత చట్టం ప్రకారం దానిని సభలో ప్రవేశపెట్టలేమని ఆయన స్పష్టం చేశారు.

మాజీ ముఖ్యమంత్రి, ప్రతిపక్ష నేత కేసీఆర్, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, హరీశ్ రావు సహా పలువురు బీఆర్ఎస్ నేతలు కుల గణన సర్వేలో పాల్గొనలేదని విమర్శించారు.

అసెంబ్లీలో సామాజిక, ఆర్థిక, కుల గణనపై చర్చ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ, బీఆర్ఎస్ నేతలు సర్వేలో ఎందుకు పాల్గొనలేదో చెప్పాలని.. సర్వేలో పాల్గొనని వారికి, ఈ సభలో మాట్లాడే అవకాశం ఇవ్వవద్దని సభాపతికి ఆయన విజ్ఞప్తి చేశారు. ఎమ్మెల్యేలు పద్మారావు, పల్లా రాజేశ్వర్ రెడ్డి, ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి, మహబూబ్ నగర్ బీజేపీ ఎంపీ డీకే అరుణ కూడా సర్వేలో పాల్గొనలేదని రేవంత్ రెడ్డి తెలిపారు.

సర్వే ఫారంలో భూముల వివరాలు అడిగే కాలమ్ ఉన్నప్పటికీ, ఎవరూ సమాచారం ఇవ్వలేదని ఆయన పేర్కొన్నారు. భూముల వివరాలు అడిగితే కేసీఆర్, కేటీఆర్, హరీశ్ రావు భయపడి సర్వేలో పాల్గొనలేదని ముఖ్యమంత్రి ఆరోపించారు.

దేశంలో బలహీనవర్గాలకు సంబంధించి ఇప్పటి వరకు సహేతుకమైన సమాచారం లేదు. దీంతో రిజర్వేషన్లు అమలు చేసే క్రమంలో ఇబ్బందులు తలెత్తుతున్న పరిస్థితి ఉంది. 1931 తరువాత భారతదేశంలో ఇప్పటి వరకు బలహీన వర్గాల సంఖ్య ఎంతో తేల్చలేదు. జనాభా లెక్కల్లోనూ బలహీనవర్గాల లెక్కలు పొందుపరచలేదు.

అందుకే భారత్ జోడో యాత్ర సందర్భంగా రాహుల్ గాంధీ రాష్ట్రంలో కులగణన చేస్తామని మాట ఇచ్చారు. ఇచ్చిన మాట ప్రకారం రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రాగానే కులగణనపై అసెంబ్లీలో తీర్మానం చేశాం. కులగణన ప్రక్రియను పూర్తి చేసి ఇవాళ నివేదికను సభలో ప్రవేశపెట్టాం. ప్రతీ గ్రామంలో, తండాల్లో ఎన్యూమరేటర్లు పకడ్బందీగా వివరాలు సేకరించారు.

మిగతా.. 2లో

## ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్నపై చర్యలు?

- తీన్మార్ మల్లన్నకు షోకాజ్ నోటీసులు పంపాలని నిర్ణయం



**హైదరాబాద్:** ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్నపై చర్యలు తీసుకునేందుకు కాంగ్రెస్ పార్టీ సిద్ధమైంది. ఆయనకు షోకాజ్ నోటీసులు పంపాలని క్రమశిక్షణ కమిటీ నిర్ణయించింది. మల్లన్న ఓ వర్గాన్ని తీవ్రంగా దూషించారని, సొంత పార్టీపైనే విమర్శలు చేస్తున్నారని నాయకులు, కార్యకర్తలు ఫిర్యాదులు చేస్తున్న నేపథ్యంలో హైకమాండ్ ఈ నిర్ణయం తీసుకుంది.





సమిష్టి పోరాటంతోనే క్యాన్సర్ నియంత్రణ 03



స్థానిక ఎన్నికల్లో రిజర్వేషన్లపై స్పష్టత ఇవ్వాలి 03



అవధానం బతకాలని నాడు నన్ను గుర్తించి ప్రోత్సహించింది చంద్రబాబు 03



కేసీఆర్‌కు మోదీ సంతాప సందేశం 03



అంబేద్కర్ ఆశయాలు సాధిస్తాం 05



## ఏపీలో ఏఐ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఫర్ ఎడ్యుకేషన్ ఏర్పాటు చేయండి

- డేటా సిటీల ఏర్పాటుకు సింగిల్ విండో అనుమతులు ఇవ్వండి
- కేంద్రమంత్రి అశ్వినీ వైష్ణవ్‌కు మంత్రి లోకేష్ విజ్ఞప్తి

**న్యూఢిల్లీ:** ఢిల్లీ రైల్ భవన్ లో కేంద్ర రైల్వే, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి అశ్వినీ వైష్ణవ్ ను రాష్ట్ర విద్య, ఐటి శాఖల మంత్రి నారా లోకేష్ మర్యాద పూర్వకంగా కలుసుకున్నారు. రైల్వే బడ్జెట్‌లో ఎపికి అత్యధికంగా కేటాయింపులు చేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్‌ను మంగళగిరి చేనేత శాలువాతో మంత్రి నారా లోకేష్ సత్కరించారు.

ఆంధ్రప్రదేశ్ లో ఐటి, ఎలక్ట్రానిక్స్ రంగాల అభివృద్ధి కి తీసుకుంటున్న చర్యలు, నూతనంగా తీసుకొచ్చిన పాలసీల గురించి కేంద్ర మంత్రికి లోకేష్ వివరించారు. ఏపీలో ఐటి, ఎలక్ట్రానిక్స్ రంగాల్లో పెట్టుబడులు ఆకర్షించేందుకు ఈజ్ ఆఫ్ డూయింగ్ విధానంలో త్వరితగతిన అనుమతులు ఇవ్వడమే కాకుండా, ప్రాజెక్టులు త్వరితగతిన ఏర్పాటయ్యే విధంగా స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌కు చర్యలు తీసుకుంటున్నామని లోకేష్ చెప్పారు.

ఇటీవల కేంద్ర బడ్జెట్ లో ప్రకటించిన ఏఐ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఫర్ ఎడ్యుకేషన్ కేంద్రాన్ని ఆంధ్రప్రదేశ్‌లో ఏర్పాటు చేయాలని లోకేష్ కోరారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌తో రాబోతున్న అవకాశాలను అందిపుచ్చుకోవడానికి ఆంధ్రప్రదేశ్ సిద్ధంగా ఉందని, ఇందుకు కేంద్ర ప్రభుత్వ సహకారం అందించాలని లోకేష్ విజ్ఞప్తి చేశారు. విశాఖపట్నంలో తాము ఏర్పాటు చేయాలనుకుంటున్న డేటా సిటీకి సహకరించాలని కోరారు.

ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్

మిగతా.. 2లో

## కులగణన సర్వే పేపర్లను తగలబెట్టిన ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న

**హైదరాబాద్:** కులగణన సర్వే ఓ దొంగ సర్వే అని కాంగ్రెస్ ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న ఆరోపించారు. బీసీలను రాష్ట్ర ప్రభుత్వం తప్పుదోవ పట్టిస్తోందని ఆయన మండిపడ్డారు. హైదరాబాద్ లోని తన ఆఫీసులో కులగణన సర్వే పేపర్లను తగలబెట్టారు. 'ఈ సర్వేను మేం ఎట్టి పరిస్థితుల్లో ఒప్పుకోం. ఈ విషయాన్ని బీసీలు సహించరు. సర్వేలో దాదాపు 40 లక్షల మంది బీసీలను తగ్గించటం అన్యాయం' అని ఆయన ఫైర్ అయ్యారు.



జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ || బుధవారం 05, ఫిబ్రవరి 2025 ||




## పడిన కష్టానికి ప్రతిఫలం దక్కింది

**- క్రికెటర్ త్రిష**



**హైదరాబాద్, మహానాడు:** అండర్-19 ఉమెన్స్ ప్రపంచ కప్‌లో ఆల్‌రౌండ్ ప్రతిభతో అదరగొట్టిన తెలంగాణ స్టార్ ప్లేయర్ గొంగిడి త్రిష మంగళవారం శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా త్రిష మాట్లాడారు. తాము పడిన కష్టానికి నేడు సరైన ప్రతిఫలం లభించినట్టుగా భావిస్తున్నానని పేర్కొన్నారు. ఇకపై మరింత కష్టపడి సీనియర్ జట్టులో చోటు సాధించడమే తన లక్ష్యమని చెప్పారు. తన ప్రతి విజయంలో నాన్న ఉన్నారన్నారు.

# ఉగాది నుంచి పీ4 విధానం అమలు

**మొదటి పేజీ తరువాయి..**

దీనిపై సమగ్ర విధి విధానాలను రూపొందిం చేందుకు ప్రజల నుంచి సలహాలు, సూచనలు, అభిప్రాయాలను తీసుకునేందుకు ప్రత్యేకంగా పోర్టల్‌ను తీసుకురావాలని అధికారులను సీఎం ఆదేశించారు. పేదరిక నిర్మూలన విషయంలో ప్రజల అభిప్రాయాలు, ఆలోచనలను తీసుకుని పీ4 విధానాన్ని అమలు చేయనున్నట్లు సీఎం తెలిపారు. సచివాయంలో ప్లానింగ్ శాఖపై సమీక్ష సందర్భంగా పీ4 కార్యక్రమం ప్రారంభంపై అధికారులతో చర్చించారు. పారిశ్రామిక వేత్తలు, ఎన్ఆర్ఐలతో పాటు కొంత ఉన్నత స్థాయిలో ఉన్నవారు పేదలకు సాయం చేసేందుకు ముందుకొస్తున్నారని....వీరందరినీ ఒక గొడుగు కిందకు తెచ్చి పీ4 విధానం అమలు చేస్తామని చెప్పారు.

ఇదే సమయంలో ప్రత్యేక సర్వే ద్వారా అట్టగుడున ఉన్న వర్గాలను గుర్తించి...వారికి సాయం అందేలా చేస్తామన్నారు. దీనికోసం అవసరమైన డేటాను సేకరించాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. ఇప్పటికే పలువురు పారిశ్రామిక వేత్తలు తమ సొంత ఊళ్లు, మండలాలను అభివృద్ధి చేసేందుకు ముందుకు వచ్చారని...అలా ఆసక్తి ఉన్న వారిని స్వయంగా ఆహ్వానించి...ఉగాది రోజున పీ4 కార్యక్రమాన్ని ఆవిష్కరిస్తామన్నారు.

పబ్లిక్-ప్రైవేట్-పీపుల్స్-పార్ట్నర్‌షిప్ విధానం అమలు ద్వారా పేదరిక నిర్మూలకు అడుగులు వేస్తామని సీఎం చంద్రబాబు అన్నారు. ఈ సమీక్షలో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్, ఆర్థికశాఖా మంత్రి పయ్యావుల కేశవ్, ప్లానింగ్ శాఖ అధికారులు పాల్గొన్నారు.

# బీసీలకు 42 శాతం సీట్లు ఇస్తా..

**మొదటి పేజీ తరువాయి..**

ప్రతీ 150 ఇండ్లను ఒక యూనిట్ గా గుర్తించి, ఎన్యూమరేటర్లను కేటాయించి వివరాలు సేకరించాం. 76 వేల మంది డేటా ఎంట్రీ ఆపరేటర్లు 36 రోజులు కష్టపడి ఈ నివేదికను రూపొందించారు.

రూ.160 కోట్లు ఖర్చుచేసి ఒక నిర్దిష్టమైన పకడ్బందీ నివేదిక రూపొందించాం. పూర్తిస్థాయి చట్టబద్ధత కల్పిం చేందుకు కేబినెట్ ఆమోదం తరువాత సభలో ప్రవేశపెట్టాం. 56 శాతం ఉన్న బీసీలకు సముచిత గౌరవం కల్పించేందుకు ఈ నిర్ణయం తీసుకున్నాం. దేశానికి ఆదర్శంగా నిలిచేలా నివేదికను రూపొందించడానికి కృషి చేసిన అందరికీ అభినందనలు తెలియజేస్తున్నా.

రాష్ట్రంలో డేటా ఎంట్రీ 20.11.2024న ప్రారంభమై 25.12.2024న పూర్తయింది. డేటా ఎంట్రీ పూర్తి చేయడానికి మొత్తం 36 రోజులు పట్టింది. 2024 ఫిబ్రవరి 4న మంత్రి మండలి తీసుకున్న నిర్ణయానికి అనుగుణంగా సర్వే అన్ని అంశాల్లో ఒక సంవత్సరం లోపున విజయవంతంగా పూర్తి చేయబడింది. ఇది సమర్థవంతమైన అమలు మరియు సకాలంలో లక్ష్యాల సాధనను ప్రతిబింబిస్తుంది.

### సర్వే నుండి లభించిన డేటా ఫలితాలు

ఈ క్రింది సర్వే డేటా మరియు ఫలితాలు పూర్తిగా తెలంగాణ నివాసితులు ఎన్యుమరేటర్లకు స్వచ్ఛందంగా చెప్పిన సమాచారంపై ఆధారపడ్డాయి: ఈ సర్వేలో నమోదైన కుటుంబాల ఆధారంగా రాష్ట్రంలో 3,54,77,554 మందిని సర్వే చేయడం జరిగింది. ఈ మొత్తం లో సామాజిక వర్గాల వారీగా సంఖ్య ఈ క్రింది విధంగా ఉంది...

SCలో 61,84,319 మంది ఉండగా ఇది మొత్తం లో 17.43 శాతం గా ఉంది.

ST లో 37,05,929 ఉండగా ఇది మొత్తం లో 10.45 శాతం.

BC (ముస్లిం మైనారిటీ మినహా) లో 1,64,09,179 ఉండగా ఇది మొత్తంలో 46.25 శాతం గా ఉంది.

ముస్లిం మైనారిటీల లో మొత్తం 44,57,012 ఉండగా ఇది మొత్తం లో 12.56 శాతం గా ఉంది.

ముస్లిం మైనారిటీలో BCలు 35,76,588 ఉండగా, ఇది మొత్తంలో 10.08 శాతం గా ఉంది.

ముస్లిం మైనారిటీలో OCలు 8,80,424 ఉండగా ఇది మొత్తంలో 2.48 శాతం గా ఉంది.

OCలో 56,01,539 మంది ఉండగా ఇది మొత్తంలో 15.79 శాతం గా ఉంది.

OC లలో ముస్లిం మైనారిటీలు 8,80,424, ఇది మొత్తంలో 2.48 శాతం గా ఉంది.

ముస్లిం మైనారిటీ మినహా OC లు 47,21,115 ఉండగా ఇది మొత్తంలో 13.31 శాతం గా ఉంది.

ఈ సర్వే ద్వారా సేకరించిన డేటాను షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగలు, వెనుకబడిన తరగతులు మరియు రాష్ట్రంలోని ఇతర బలహీన వర్గాల సంక్షేమానికి విధానాలను రూపకల్పన చేయడానికి ప్రభుత్వం ఉపయోగిస్తుంది.

ఈ చర్య సమానతా వృద్ధి పట్ల ప్రభుత్వ నిబద్ధతను మరియు తెలంగాణ ప్రజల విభిన్న అవసరాలను తీర్చే పద్ధతిని ప్రతిబింబిస్తుంది. ఇది డేటా ఆధారిత, సమగ్రత మరియు పారదర్శకత ప్రాతిపదికగా నడిచే పాలనకు నూతన దశ ప్రారంభాన్ని సూచిస్తుంది.

# ఏపీలో ఏఐ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఫర్ ఎడ్యుకేషన్ ఏర్పాటు చేయండి

**మొదటి పేజీ తరువాయి..**

విప్లవంతో డేటా సిటీలకు పెద్దఎత్తున డిమాండ్ రాబోతుంది. ఏఐతో వస్తున్న అవకా శాలు అందిపుచ్చుకుంటూ డేటా సిటీల ఏర్పాటుకు అవసరమైన ప్రత్యేక పాలసీల రూపకల్పన, సింగిల్ విండో పద్ధతిలో కేంద్రం నుండి అనుమతులు సులభతరం చేయాలి. రాష్ట్రంలో ఎలక్ట్రానిక్స్ కంపెనీల ఏర్పాటుకు సహకారం అందించండి. డేటా సిటీలు, ఎలక్ట్రానిక్స్ కంపెనీల ఏర్పాటుతో ఏపీ యువతకు పెద్దఎత్తున ఉద్యోగ అవకాశాలు వస్తాయి, ఇందుకు మీ సహకారం అవసరం. 2047కి 30 ట్రిలియన్ డాలర్లకు దేశ ఆర్థిక వ్యవస్థ చేరాలన్నది ప్రధాని నరేంద్ర మోదీ లక్ష్యం. కేంద్ర సహకారంతో ఏఐ రంగంలో రాబోతున్న అవకాశాలు అందిపుచ్చుకొని వికసిత్ భారత్ లక్ష్యంలో ఏపీ భాగస్వామి అవుతుంది. ఐదేళ్ల లో 20 లక్షల ఉద్యోగాల కల్పనే లక్ష్యంగా పెట్టుకొని ప్రణాళిక బద్ధంగా ముందుకు సాగుతున్నాం. మంగళగిరిలో ఎన్నో ఏళ్లుగా 800 నిరుపేద కుటుంబాలు నిరుపయోగంగా ఉన్న రైల్వే భూముల్లో నివసిస్తున్నారు. మానవతా దృక్పథంతో ఆ భూములు రాష్ట్ర ప్రభుత్వానికి కేటాయించండి. అక్కడ నివసిస్తున్న పేద కుటుంబాలకు శాశ్వత ఇళ్ల పట్టాలు అందజేస్తామని... కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్‌ను మంత్రి లోకేష్ కోరారు.




జనం గుండె చప్పుడు

మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ || బుధవారం 05, ఫిబ్రవరి 2025







# సమిష్టి కృషితోనే రాష్ట్రానికి మేలు

- విద్య, ఐటి, ఎలక్ట్రానిక్ శాఖ మంత్రి నారా లోకేష్

**న్యూఢిల్లీ:** కలిసికట్టుగా ఉండటం వల్లే విశాఖ స్టీల్ ను కాపాడుకోగలిగాం, రాష్ట్ర ప్రయోజనాల విషయంలో ఇకముందు కూడా ఇదే పంథా కొనసాగిద్దామని రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ అన్నారు. ఢిల్లీలో కేంద్ర మంత్రులు శ్రీనివాస వర్మ, రామ్మోహన్ నాయుడు, పెమ్మసాని చంద్రశేఖర్, టీడీపీ ఎంపీలు, బీజేపీ నేతలు మంత్రి లోకేష్ ను మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడు నెలల్లోనే సమిష్టి కృషితో విశాఖ రైల్వే జోన్, అమరావతి, పోలవరం, స్టీల్ ప్లాంట్ కు నిధులు తెచ్చుకోగలిగామని చెప్పారు

రాష్ట్ర అభివృద్ధికి కేంద్ర మంత్రులు, ఎంపీలు చేస్తున్న కృషిని లోకేష్ అభినందించారు. అతి తక్కువ కాలంలో విశాఖ స్టీల్‌తో సహా అనే సమస్యల పరిష్కారం కావడం తనకు ఎంతో సంతోషాన్ని ఇచ్చిందని లోకేష్ అన్నారు.

# సమిష్టి పోరాటంతోనే క్యాన్సర్ నియంత్రణ

- మంత్రి సత్యకుమార్ యాదవ్ స్పష్టీకరణ



**తిరుపతి:** ప్రజలు, స్వచ్ఛంద సంస్థలు, ప్రభుత్వ సమిష్టి పోరాటంతోనే క్యాన్సర్ మహమ్మారిని నియంత్రించడం సాధ్యమవుతుందని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ స్పష్టం చేశారు. తిరుపతిలో మంగళవారం మీడియా సమావేశంలో మంత్రి మాట్లాడుతూ ప్రస్తుతం క్యాన్సర్ వ్యాధి ప్రపంచంలోని అన్ని దేశాలకూ పెను సవాలుగా మారిందన్నారు.

ప్రపంచ వ్యాప్తంగా సంభవిస్తున్న మరణాలలో 17.5 శాతం మేర కేవలం క్యాన్సర్ వ్యాధి కారణంగానే సంభవిస్తున్నాయని ఆయన వివరించారు. ఆంధ్రప్రదేశ్ లో 9.93శాతం మేర క్యాన్సర్ మరణాలు నమోదవుతున్నాయన్నారు. క్యాన్సర్ వ్యాధిపై ప్రజల్లో అవగాహన లేకపోవటం, నివారణ చర్యలు చేపట్టకపోవటం, ముందస్తు పరీక్షలు నిర్వహించకపోవటం, తద్వారా సరైన చికిత్స అందకపోవటం ఇందుకు కారణాలుగా భావిస్తున్నామని ఆయన చెప్పారు.

వ్యాధిపై అవగహన లేని కారణంగా ప్రజలు ఆర్థికంగా చితికిపోయి ప్రాణాలు పోగొట్టుకునే పరిస్థితులు ఏర్పడుతున్నాయన్నారు. అయితే క్యాన్సర్ వ్యాధి సోకిన వారిలో 65 శాతానికిపైగా సరైన చికిత్స ద్వారా వ్యాధిని తగ్గించుకుని పునర్జీవనం పొందుతున్నారన్న విషయాన్ని అందరూ గుర్తించాల్సిన అవసరం వుందన్నారు. జన్యుపరమైన క్యాన్సర్ కు తప్ప, ఇతర రకాలైన క్యాన్సర్ వ్యాధులన్నింటికి ప్రస్తుతం చికిత్స అందుబాటులో వుందన్నారు.

ఈ అంశాలపై ప్రజల్లో అవగాహన పెంపొందించి క్యాన్సర్ మరణాలను తగ్గించే లక్ష్యంతో ఏటా ఫిబ్రవరి 4వ తేదీన ప్రపంచ క్యాన్సర్ దినంగా పాటిస్తున్నామని మంత్రి వివరించారు. క్యాన్సర్ వ్యాధి నిర్ధారణ కోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ముందస్తు వైద్య పరీక్షలను పెద్దయెత్తున నిర్వహిస్తున్నాయని ఆయన చెప్పారు.

గత నవంబర్ 14 నుండి రాష్ట్ర వ్యాప్తంగా 4 కోట్ల మందికి పైగా ప్రజలకు క్యాన్సర్ ప్రాథమిక స్క్రీనింగ్ పరీక్షలను నిర్వహించేందుకు ప్రభుత్వం శ్రీకారం చుట్టిందన్నారు. ప్రధానంగా ఓరల్ క్యాన్సర్, బ్రెస్ట్ క్యాన్సర్, సర్వైకల్ క్యాన్సర్ వ్యాధులకు ప్రస్తుతం ఉచితంగా పరీక్షలు నిర్వహిస్తున్నామని ఆయన చెప్పారు. దానికి అనుగుణంగా 1500 బృందాలను నియమించామన్నారు.

ఇందులో 155 మంది సూపర్ స్పెషలిస్టులు, 238 మంది స్పెషలిస్టులను, 4 వేల మంది ఎఎన్ఎంలు, 4 వేల మంది వైద్యాధికారులు, 18 వేల మంది ఆరోగ్య కార్యకర్తలను బృందాలుగా ఏర్పాటు చేశామని తెలిపారు. వీరి ఆధ్వర్యంలో ప్రతి గ్రామంలో వున్న ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ లో ఉచిత క్యాన్సర్ ప్రాథమిక పరీక్షలు నిర్వహిస్తున్నామని వివరించారు.

ఇప్పటి వరకూ 71 లక్షల మందికి పైగా ప్రజలకు ప్రాథమిక క్యాన్సర్ పరీక్షలు నిర్వహించగా ఇందులో 66 వేల మంది అనుమానితులుగా తేలారన్నారు. వీరిని బోధనా ఆస్పత్రులకు చెందిన ప్రివెంటివ్ అంకాలజీ యూనిట్లకు రిఫర్ చేశామని తెలిపారు. అక్కడ వారికి వ్యాధి సోకిందా లేదా అన్న విషయాన్ని వైద్య పరీక్షల ద్వారా నిర్ధారిస్తారన్నారు. దీనికోసం ప్రతి ఆస్పత్రిలో ప్రతి మంగళవారం, గురువారంలలో గ్రీన్ ఛానల్ ను ఏర్పాటు చేసి రద్దీని తగ్గించేందుకు ప్రయత్నిస్తున్నామన్నారు.

అయితే వ్యాధిపై అవగాహన లేకపోవటం వల్ల ప్రజలు అనేక ప్రాంతాల్లో ఈ పరీక్షలకు ముందుకు రావటం లేదని మంత్రి ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతి మహిళా రొమ్ము క్యాన్సర్ పరీక్షలు చేయించుకోవాలని, అదే విధంగా 30 ఏళ్ళు దాటిన ప్రతి మహిళా సర్వైకల్ క్యాన్సర్ పరీక్షలు చేసుకోవాల్సిన అవసరం వుందని ఆయన సూచించారు. మహిళలు మొహమాట పడకుండా హెల్త్ వర్కర్లు వచ్చినపుడు వైద్య పరీక్షలు నిర్వహించేందుకు వారికి సహకరించాలని కోరారు. తద్వారా వ్యాధిని ప్రాథమిక దశలోనే గుర్తించి వారి ప్రాణాలను కాపాడేందుకు అవకాశం వుంటుందన్నారు. సమిష్టిగా పోరాటం చేసి కరోనా వ్యాధిని ఏ విధంగా నియంత్రించామో అదే విధంగా ప్రజలు, స్వచ్ఛంద సంస్థలు, సెలబ్రిటీలు, మీడియా సమిష్టిగా క్రుషి చేసి క్యాన్సర్ వ్యాధి నియంత్రణకు ప్రభుత్వానికి సహకరించాలన్నారు.

క్యాన్సర్ వ్యాధిని జయించిన సినీ నటి గౌతమి ఈ వ్యాధిపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు సహకరిస్తానని ప్రభుత్వానికి చెప్పారని, ఇందుకు ఆమెకు తాను ధన్యవాదాలు తెలియచేస్తున్నానని మంత్రి సత్యకుమార్ యాదవ్ వివరించారు. జీవనశైలి, ఆహారపుటలవాట్లలో మార్పుల ద్వారా క్యాన్సర్ వ్యాధిని మనం నియంత్రించుకోవచ్చని ఆయన తెలిపారు. రాబోయే మూడేళ్ల కాలంలో ప్రతి జిల్లాలోనూ కేంద్ర ప్రభుత్వ సహకారంతో క్యాన్సర్ డే కేర్ సెంటర్ ను ఏర్పాటు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు. క్యాన్సర్ నివారణ కు ప్రభుత్వం చేస్తున్న క్రుషిలో ప్రజలు కూడా భాగస్వాములు కావాల్సిన అవసరం వుందని ఈ సందర్భంగా మంత్రి పిలుపునిచ్చారు.

# అవధానం బతకాలని నాడు నన్ను గుర్తించి ప్రోత్సహించింది చంద్రబాబు

- ఆ ఆలోచనతోనే మాదాపూర్‌లో అవధాన సరస్వతీ పీఠానికి స్థలం ఇచ్చారు
- ఐటీ ఉన్న ప్రాంతంలో మన సంస్కృతి, సాంప్రదాయం తెలియాలని చంద్రబాబు చెప్పారు
- సీఎం చంద్రబాబు పాలన సుభిక్షంగా సాగుతుంది...
- అన్ని కార్యక్రమాలు విజయవంతం అవుతాయి: మాడుగుల నాగఫణి శర్మ





**అమరావతి:** దేశంలో సీఎం చంద్రబాబు వంటి ముందు చూపు ఉన్న నేత లేరని ప్రముఖ అవధాని, సరస్వతీ ఉపాసకులు, మాడుగుల నాగఫణి శర్మ అన్నారు. మన సంస్కృతి, సాంప్రదాయాలను ప్రోత్సహించడంలో ఉమ్మడి రాష్ట్రంలో చంద్రబాబు తీసుకున్న చర్యలను ఆయన కొనియాడారు. చంద్రబాబు విజన్ వల్లనే హైదరాబాద్‌కు ఐటీ వచ్చిందని...ఆయన ముందు చూపు లక్షల మంది జీవితాల్లో వెలుగులు తెచ్చిందని అన్నారు.

రాళ్లు, రప్పలతో నిండిన మాదాపూర్ ప్రాంతం భవిష్యత్‌లో ఎలా ఉండబోతుందో చంద్రబాబు 30 ఏళ్ల క్రితమే ఊహించారని అన్నారు. ఐటీ కంపెనీలతో ఆ ప్రాంత రూపురేఖలు మారిపోతాయని చంద్రబాబు నాయడు చెప్పారని అన్నారు. ఈ ప్రాంతం అంతా ఐటీ కంపెనీలతో, ఐటీ ఉద్యోగులతో నిండిపోతుంది...దేశ, విదేశాలకు చెందిన ప్రజలు ఇక్కడికి వచ్చి పనిచేస్తారు. అలాంటి ఈ ప్రాంతంలో మన సంస్కృతి, సాంప్రదాయాలు వెల్లివిరియాలి.

ప్రజలందరికీ మన కీర్తి, మన భాష, మన ఆచారాలు తెలియాలని చంద్రబాబు ఆనాడే మాకు అవధాన సరస్వతీ పీఠం ఏర్పాటుకు స్థలం మంజూరు చేశారని నాగఫణి శర్మ అన్నారు. పెద్ద పెద్ద ఐటీ సంస్థల మధ్యలో మన తెలుగు సంస్కృతి ఉండాలని ఆయన చేసిన ఆలోచన వల్లనే నాడు అక్కడ అవధాన సరస్వతీ పీఠం ఏర్పాటు చేసినట్లు నాగఫణి శర్మ తెలిపారు.

ప్రముఖ అవధాని, సరస్వతీ ఉపాసకులు మాడుగుల నాగఫణి శర్మ పద్మశ్రీ పురస్కారం పొందిన సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు సచివాలయంలో ఆయనను సత్కరించారు. ఈ సందర్భంగా నాగఫణి శర్మ మాట్లాడుతూ....చంద్రబాబు కీర్తి మరింత ఇనుమడిస్తుందని...ఆయన పాలనలో రాష్ట్రం సుభిక్షం అవుతుందని చెప్పారు. ప్రజల కోసం చేపట్టిన కార్యక్రమాలు మంచి ఫలితాలను ఇస్తాయని...ఆయన ఆలోచనలన్నీ కార్యరూపం దాల్చుతాయని అన్నారు.

అమరావతి రాజధాని పూర్తై ప్రపంచంలో మేటి నగరం అవుతుందని, పోలవరం సహా అన్ని ప్రాజెక్టులు పూర్తై ప్రజలకు మేలు జరుగుతుందని నాగఫణి శర్మ అన్నారు. ముఖ్యమంత్రిని ఈ మేరకు ఆయన ఆశీర్వదించారు. పద్మశ్రీ వచ్చిన సందర్భంగా నాగఫణి శర్మను అమరావతికి ఆహ్వానించిన సీఎం చంద్రబాబు...ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. శాలువా కప్పి సన్మానించారు.



# కేసీఆర్‌కు మోదీ సంతాప సందేశం

- కేసీఆర్ అక్క మృతిపై మోదీ దిగ్భ్రాంతి
- కుటుంబానికి మద్దతుగా ఉంటానని లేఖ

**హైదరాబాద్:** మాజీ సీఎం, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ అక్క చీటి సకలమ్మ ఇటీవల కన్నుమూసిన నేపథ్యంలో ప్రధాని మోదీ, కేసీఆర్ కు సంతాప సందేశాన్ని పంపారు. ఆమె మానవతా విలువలు ఎప్పటికీ గుర్తుండిపోతాయని అన్నారు. కుటుంబ సభ్యులకు ఆమె అందించిన విలువలు, మార్గదర్శనం ప్రేరణగా నిలుస్తాయని చెప్పారు.

ఆమెతో గడిపిన మధుర జ్ఞాపకాలు ఈ క్లిష్ట సమయంలో కుటుంబ సభ్యులకు ధైర్యాన్ని, మనోబలాన్ని ఇస్తాయని అన్నారు. ఆమె మృతి పట్ల సంతాపాన్ని తెలుపుతున్నానని చెప్పారు. కేసీఆర్ కుటుంబ సభ్యులకు అండగా ఉంటానని అన్నారు. ఈ విషాద క్షణాలను అధిగమించే శక్తి, సహనాన్ని కుటుంబసభ్యులు పొందాలని లేఖలో పేర్కొన్నారు.

అక్క మరణంతో బాధాతప్త హృదయంతో ఉన్న కేసీఆర్ కు, వారి కుటుంబ సభ్యులకు సానుభూతిని తెలియజేస్తున్నానని, సకలమ్మ మరణవార్త తెలుసుకుని దిగ్భ్రాంతి చెందానని, ఈ ఘటన తనను బాధకు గురి చేసిందని తెలిపారు. ఆమె మరణం కుటుంబ సభ్యులకు తీరని లోటు అని అన్నారు. సకలమ్మ అనురాగశీలి, మానవీయ దయా గుణాలు కలిగిన గొప్ప వ్యక్తి అని లేఖలో పేర్కొన్నారు.

# మల్లన్నను కాంగ్రెస్ నుంచి సస్పెండ్ చేయండి

- రెడ్లను దూషించారు.. చర్య తీసుకోండి
- పోలీసులకు రెడ్డి సంఘం ఫిర్యాదు

**హైదరాబాద్:** రెడ్లను బహిరంగంగా దునుమాడిన కాంగ్రెస్ బీసీ నేత, ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్నపై రెడ్డి సంఘం ఆగ్రహం వ్యక్తం చేసింది. ఆయనను పార్టీ నుంచి సస్పెండ్ చేయాలని డిమాండ్ చేసిన రెడ్డి సంఘం.. తమ కులాన్ని దూషించినందుకు ఆయనపై చర్యలు తీసుకోవాలని తెలంగాణలోని



వివిధపోలీసుస్టేషన్లలో ఫిర్యాదు చేయడం చర్చనీయాంశమయింది. కాంగ్రెస్ ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్నపై తెలంగాణ రెడ్డి సంఘం నేతలు పలు పోలీస్ స్టేషన్లలో ఫిర్యాదు చేశారు. తమ కులాన్ని దూషించారని, వెంటనే ఆయనపై చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేస్తున్నారు. వరంగల్‌లో తీన్మార్ మల్లన్న బీసీ సభను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన రెడ్డి సామాజికవర్గంపై అనుచిత వ్యాఖ్యలు చేశా రంటూ రెడ్డి సంఘం నేతలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. రెడ్లను కుక్కలతో పోల్చుతూ దూషించారని మండిపడు తున్నారు. తీన్మార్ మల్లన్నను కాంగ్రెస్ పార్టీ నుంచి సస్పెండ్ చేయాలని డిమాండ్ చేస్తున్నారు. మల్లన్నపై చర్యలు తీసుకోవాలని రాష్ట్ర డీజీపీని కలిసి కోరారు.

# స్థానిక ఎన్నికల్లో రిజర్వేషన్లపై స్పష్టత ఇవ్వాలి

- కేవలం ప్రకటనల వల్ల ఉపయోగం లేదు
- అన్ని వర్గాల జనాభా తగ్గి కేవలం ఒక వర్గం జనాభా ఎలా పెరుగుతుంది ?
- శాసనమండలిలో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత



**హైదరాబాద్:** స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు రిజర్వేషన్ల పెంపుపై ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత డిమాండ్ చేశారు. కులగణనపై మంగళవారం నాడు శాసనమండలిలో జరిగిన చర్చలో ఎమ్మెల్సీ కవిత పాల్గొని మాట్లాడారు.

కులగణన విషయంలో తదుపరి కార్యాచరణను ప్రభుత్వం ప్రకటిస్తుం దని అందరూ భావించారని, కానీ రెండు రోజుల క్రితం కేబినెట్ సబ్ కమిటీ ఛైర్మన్ ఉత్తమ్ కుమార్ రెడ్డి విలేకరుల సమావేశంలో చెప్పిన విషయాలనే, ప్రకటన రూపంలో కౌన్సిల్లో చెప్పడం ద్వారా ఉపయోగ మేమిటో ప్రభుత్వం చెప్పాలని డిమాండ్ చేశారు.

అసెంబ్లీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ ప్రకారం బీసీలకు రిజర్వేషన్లను పెంచిన తర్వాత ఎన్నికలు నిర్వహిస్తారా లేదా అన్నది ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు. బీసీలను, బీసీ ముస్లింల జనాభాను వేరు చేసి ప్రభుత్వం చెబుతుందని, ఇది కేవలం జనాభాను తక్కువ చేసి చూపించాలన్న ఉద్దేశంతోనే ఇలా చేస్తున్నారని అనుమానాలు కలుగుతున్నాయన్నారు. కాబట్టి ప్రభుత్వం ఒక నిర్దిష్టమైన కార్యాచరణను ప్రకటించాలని ప్రతిపాదించారు.

ఇంతవరకు కచ్చితంగా డేటానే లేదని ప్రభుత్వం చెప్పడం సరికాదని సూచించారు. “2011 జనాభా లెక్కలు అందుబాటులో ఉన్నాయి. అంతర్జాతీయంగా, దేశీయంగా 10 సంవత్సరాలలో సగటున 13.5 శాతం జనాభా పెరుగుతుందన్నది అంచనా. ఆ లెక్కన ఇప్పుడు తెలంగాణ జనాభా 4 కోట్ల 18 లక్షలు ఉండాలి. ప్రభుత్వం చేపట్టిన సర్వేలో ఎస్సీ ఎస్టీ బీసీల జనాభా తగ్గినట్లు, ఓసీల జనాభా కనిపిస్తుంది. అన్ని వర్గాల జనాభా తగ్గి కేవలం ఒక వర్గం జనాభా ఎలా పెరుగుతుంది ?” అని ప్రశ్నించారు.

తమ ఇళ్లకు సర్వే చేయడానికి ఎన్యుమరేటర్లు రాలేదని ప్రజల నుంచి పెద్ద ఎత్తున ఫిర్యాదులు అందుతున్నాయని సభ దృష్టికి తీసుకొచ్చారు. కాబట్టి మరోసారి వారి వివరాలను సేకరించడానికి ప్రభుత్వం ఏం చర్యలు తీసుకుంటుందో చెప్పాలని డిమాండ్ చేశారు.

# రైతుల ఉసురు పోసుకుంటున్న రేవంత్ సర్కార్

- రైతులలో ఆత్మస్థైర్యం నింపేందుకే అధ్యయన కమిటీ పర్యటన
- కె.సి.ఆర్ హయాంలో రైతు రాజు....కాంగ్రెస్ హయాములో రైతుల ఆత్మహత్యలు
- మాజీ మంత్రి, రైతు ఆత్మహత్యల అధ్యయన కమిటీ చైర్మన్ సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి



**ఇబ్రహీంపట్నం:** మాజీ మంత్రివర్యులు సింగిరెడ్డి.నిరంజన్ రెడ్డి ఈరోజు ఇబ్రహీం పట్నం, తదితర ప్రాంతాలలో కమిటీ సభ్యులతో కలసి విస్తృతంగా పర్యటించారు. ఇబ్రహీం పట్నంలో రుణ మాఫీ కాక రైతు భరోసా లేక దిక్కుతోచని పరిస్థితిలో ఆత్మహత్య చేసుకున్న రైతు కుటుం బాలను పరామర్శించి అండగా ఉంటాం అని మనోధైర్యం నింపారు.

అనంతరం జరిగిన సమావేశములో మాట్లాడుతూ.. దగాపడ్డ రైతుల సమస్యల చూసి చలించిన కె.సి.ఆర్ మలిదశ తెలంగాణ ఉద్యమం చేపట్టి రాష్ట్రాన్ని సాదించినారని అన్నారు. 9సంవత్సరాల తెలంగాణ రాష్ట్రంలో రైతు రుణ మాఫీ రైతు భరోసా రైతు భీమా వంటి వినూత్న పథకాలు సృష్టించి నిముషం పాటు కూడా కరెంట్ కోత లేకుండా చేసి వ్యవసాయాన్ని పండుగ చేశారని కొనియాడారు. వలసలు వెళ్లిన రైతులు తిరిగివచ్చి పాడిపంటలతో కుటుంబాలు విలసిల్లెల కె.సి.ఆర్ చేశారని కానీ కాంగ్రెస్ ప్రభుత్వం రైతు డిక్లరేషన్ పేరిట 2లక్షల రుణ మాఫీ,రైతు భరోసా 15000,ధాన్యం పై 500బోనస్,కౌలు, రైతు కూలీలకు రైతు భరోసా ఇస్తామని రైతులను మోసం చేసిందని దుయ్యబట్టారు. రైతు సంక్షేమ పథకాలు యెగ్గొట్టడంతో రైతులు రాష్ట్ర వ్యాప్తంగా సంవత్సర కాలములో 418మంది రైతులు ఆత్మహత్య చేసుకోవడం విచారకరమని అన్నారు.తమ పర్యటనలో రైతు కుటుంబాల బాధలు చూసి చలించిపోయినామని అన్నారు .చిన్నారులు కన్న తల్లి కన్నీటి చుక్కలు తుడువడం చూస్తుంటే కడుపు తరుకు పోతుందని విచారం వ్యక్తం చేశారు.రైతులలో ఆత్మస్థైర్యం నింపి మీ తరుపున బి.ఆర్.ఎస్ పార్టీ పోరాడుతుందని కాంగ్రెస్ ప్రభుత్వ ఇచ్చిన రైతు హామీలు అమలు చేసేవరకు పోరాడతామని కాబట్టి ఆత్మహత్యలు చేసుకోవద్దని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం వందరోజులో రైతు బంధు,రైతు రుణ మాఫీ,రైతు భీమా,ఉపాధి,రైతు కూలీలకు రైతు భరోసా ఇస్తామని 14నెలలు గడిచినా నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించాడని ఖండించారు.



సత్తెనపల్లి పట్టణం 20వ వార్డు, 24వ వార్డులో శ్రీ భావన ఋషి స్వామి వారి కల్యాణ మహోత్సవంలో పాల్గొని విశేష పూజలు నిర్వహించిన సత్తెనపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ. ఈ కార్యక్రమంలో వివిధ హోదాల్లో ఉన్న రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ, పట్టణ, వార్డు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కులగణన సర్వే తప్పులతడక

- రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర



**హైదరాబాద్:** రాష్ట్ర ప్రభుత్వం జరిపించిన కులగణన సర్వే తప్పులతడకగా,కాకి లెక్కలతో అశాస్త్రీయంగా ఉందని రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర స్పష్టం చేశారు. కేంద్ర ప్రభుత్వం 2011లో జరిపించిన లెక్కల ప్రకారం తెలంగాణ జనాభా 3 కోట్ల 50 లక్షల 3674కాగా,2014 సమగ్ర కుటుంబ సర్వే (SKS) ప్రకారం 3 కోట్ల 68లక్షల 76వేల 544, రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల చేసిన సర్వేలో జనాభా 3 కోట్ల 70 లక్షల 77 వేల 544 గా నమోదయ్యిందన్నారు.

పదేళ్లలో తెలంగాణ జనాభా కేవలం 2లక్షలు మాత్రమే పెరిగిందని ఈ ద్వారా పేర్కొనడం విడ్డూరంగా ఉందని ఎంపీ రవిచంద్ర ఒక ప్రకటనలో వ్యాఖ్యానించారు.తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు 2014లో జరిపించిన SKS ప్రకారం బీసీలు (ముస్లింలలోని బీసీలు కాకుండా) 52% అని నిర్ధారణ కాగా,అదిప్పుడు 46%శాతమేనని ప్రభుత్వం వెల్లడించడం,6% తగ్గించి చూపడం దారుణమని ఆవేదన చెందారు.

బీసీల జనాభాను తగ్గించి చూపడమే కాక,ఈ తప్పులతడక సర్వే నివేదికను మంత్రిమండలి ఆమోదించడం, చట్టసభల్లో ప్రవేశపెట్టి ప్రజలకు తప్పుడు సమాచారమిచ్చి ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేయడం తీవ్ర అభ్యంతరకరమన్నారు. రాజ్యాధికారంలో బీసీలను భాగస్వాములను చేయాలన్న చిత్తశుద్ధి అధికార పార్టీలో పూర్తిగా లోపించిందని ఎంపీ వద్దిరాజు మండిపడ్డారు.కామారెడ్డి డిక్లరేషన్ ను అమలు చేసే ఉద్దేశం ఈ ప్రభుత్వానికి ఏ కోశానా కూడా లేదనేది ఈ అశాస్త్రీయ కులగణన సర్వేతో తేటతెల్లమయ్యిందన్నారు. బీసీలలో అత్యధిక సంఖ్యలో ఉన్న మున్నూరుకాపు,యాదవ, ముది రాజ్, కుర్మలకు మంత్రివర్గంలో చోటివ్వకపోవడం, రాజ్యాధికారంలో న్యాయమైన వాటా దక్కకపోవడం శోచనీయమని ఎంపీ రవిచంద్ర ఆవేదన వ్యక్తంచేశారు.

ఇచ్చిన హామీ మేరకు స్థానిక సంస్థల ఎన్నికల్లో 42% రిజర్వేషన్స్ కల్పించాలని, కేబినెట్ విస్తరణలో 4 గురు బీసీలకు స్థానం కల్పించా లని ఎంపీ వద్దిరాజు కాంగ్రెస్ పార్టీని డిమాండ్ చేశారు. అన్ని రంగా లలో తీవ్ర అన్యాయానికి గురవుతున్న బీసీలను బీఆర్ఎస్ మరింత సంఘటితపరుస్తూ న్యాయమైన హక్కులు,వాటా కోసం నిరంతరం పోరాడుతుందని ఎంపీ రవిచంద్ర స్పష్టం చేశారు.

జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ || బుధవారం 05, ఫిబ్రవరి 2025 ||



# రెడ్లను దూషిస్తే సహించేది లేదు

- పార్టీలో ఉంటూ ప్రభుత్వంపై ఎలా విమర్శిస్తారు?
- గెలుపోటములు ప్రజాధీనం
- మేం మల్లన్న కోసం పనిచేయలేదా?
- మా పార్టీ అభ్యర్థిని మేమెలా ఓడిపోవాలని కోరుకుంటాం?
- తీన్మార్ మల్లన్నపై మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డిఫైర్




హైదరాబాద్: కాంగ్రెస్ బీ ఫారంపై పోటీ చేసి గెలిచిన తీన్మార్ మల్లన్న.. ఇప్పుడు అదే ప్రభుత్వంపై లేనిపోని ఆరోపణలు చేయడం సరికాదు. వ్యక్తిగతంగా తనను విమర్శిస్తే పట్టించుకోను. కానీ ఒక కులాన్ని దూషిస్తే ఏమాత్రం సహించేది లేదని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. కాంగ్రెస్ బీసీ నేత, ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న బీసీ సభను ఏర్పాటు చేసి ఇతర కులాలను దూషించడం సరికాదని మంత్రి అన్నారు. గెలుపోటములను నిర్ణయించేది వ్యక్తులు కాదని, ప్రజ లు. ఎమ్మెల్సీ ఎన్నికల సమయంలో తీన్మార్ మల్లన్న గెలుపు కోసం పని చేశామని భారీ ర్యాలీ నిర్వహించి, అన్ని వర్గాలను మెప్పించి గెలిపించు కున్నామని మంత్రి తెలిపారు. తాను జిల్లాకు మంత్రిగా ఉండి పార్టీ నుండి పోటీకి దింపి, అతను ఓడిపోవాలని కోరుకుంటానా? బీసీల అభివృద్ధి కోసం కాంగ్రెస్ మంచి నిర్ణయం తీసుకుందన్నారు. ఎస్సీ వర్గీకరణ, కుల గణనపై అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్ర ప్రభుత్వానికి పంపిస్తామన్నారు. కేంద్రం అంగీకరిస్తే ఫర్వాలేదని, లేకుంటే తమ పార్టీ మాత్రం రిజర్వేషన్లను అమలు చేస్తుందని తెలిపారు

కేసీఆర్, కేటీఆర్, హరీశ్ రావులకు ఉన్న ఆస్తులు ఎన్నో చెప్పాలంటే, ఓ పుస్తకమే రాయాలని ఎద్దేవా చేశారు. కుల గణన సర్వేలో కవిత మినహా కేసీఆర్ కుటుంబం పాల్గొనలేదన్నారు.



# అమెరికాలో 18 వేల మంది మనోళ్ళు అక్రమ నివాసం!

- వెనక్కి పంపుతున్న అమెరికా
- సహకరిస్తున్న భారత ప్రభుత్వం

వాషింగ్టన్: అమెరికాలో భారతీయులు సుమారు 18 వేల మంది అక్రమంగా నివసిస్తున్నట్టు అక్కడి అధికారులు గుర్తించారు. వారిని ప్రత్యేక విమానంలో భారతదేశానికి పంపుతున్నారు. ఇందుకు భారత ప్రభుత్వం కూడా సహకరిస్తోంది. అమెరికా నుంచి భారత్‌కు అక్రమవలసదారుల విమానం సీ-17 మిలటరీ ఎయిర్‌క్రాఫ్ట్‌లో పంపుతోంది. మొత్తం 205 మందితో టెక్సాస్ నుంచి ఆ విమానం బయలుదేరింది. డిపోర్టేషన్ ప్రక్రియ ద్వారా వరుసగా అందరినీ వెనక్కి పంపేందుకు అమెరికా ప్రభుత్వం ఏర్పాట్లు చేస్తోంది.

## ఫీజు పోరు కాదు...
# వైసీపీ ఉనికి పోరు!

- నిరుద్యోగ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ షేక్ సిద్ధిక్



అమరావతి, మహానాడు: ఫీజు రీయింబర్స్మెంట్ పై మాట్లాడే అర్హత వైసీపీకి లేదని నిరుద్యోగ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ షేక్ సిద్ధిక్ అన్నారు. వైసీపీ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు విద్యార్థు లకు చెల్లించాల్సిన కోట్ల రూపాయల ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలను చెల్లించకుండా విద్యార్థుల భవిష్యత్తును ప్రశ్నార్థకం చేసి, ఇప్పుడు బకాయిలపై తానే ఆందోళనకు పిలుపు ఇవ్వడం హాస్యాస్పదంగా ఉందన్నారు. వైసీపీ నాయకులు ఫీజు రీయిం బర్స్మెంట్‌పై ఆందోళనకు పిలుపునివ్వడం చూస్తుంటే దొంగే దొంగ అని అరచినట్టుందని ఎద్దేవా చేశారు. ఇటీవలే కూటమి ప్రభుత్వం రీయింబర్స్మెంట్ నిధులను విడుదల చేసిందని, వైసీపీ నాయకుల మాటలు విద్యార్థులు యువకులు వినే పరిస్థితి లేదని షేక్ సిద్ధిక్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

# ఎవరు డమ్మీ అయ్యారు?

- వైసీపీ నేతలకు విప్, ఎమ్మెల్యే సౌమ్య సూటి ప్రశ్న



నందిగామ, మహానాడు: సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మంత్రులు నారా లోకేష్, నారాయణ నిర్ణయమే మా అందరి నిర్ణయం... అధిష్ఠానం, అందరి ఆమోదంతోనే మండవ కృష్ణకుమారి మున్సిపల్ చైర్ పర్సన్ గా ఎన్నిక జరిగిందని విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య అన్నారు. ఈ మేరకు మంగళవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడారు. ఈ ఎన్నికకు సహకరించిన కౌన్సిలర్లకు ఆమె ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. 'డమ్మీ' అంటూ.. కొన్ని కోయిలలు ముందే కుశాయి.. ఈ రోజు ఎవరు డమ్మీ అయ్యారు? ఈ రోజు ఏం సమాధానం చెప్తారు? నోటికి ఏది వస్తే అది మాట్లాడటం కాదు.. వైసీపీ బోర్డును పక్కకు నెట్టి.. 15 మంది కౌన్సిలర్ల బలంతో నందిగామ మున్సిపాలిటీ పై కూటమి జెండా ఎగురవేశామని ఆమె తెలిపారు. ఇంకా, ఆమె ఏమన్నారంటే..

గతంలో వైసీపీ కౌన్సిలర్లు ఆ పార్టీని వీడి దూరంగా వెళ్లి ఆ తర్వాత మీపై ఏం మాట్లాడారో రాష్ట్రం అంతా చూసింది.. కానీ గత రెండు రోజులుగా మా కౌన్సిలర్లు నేను వేసే ప్రతి అడుగులోనూ మద్దతుగా ఉంటూ కలిసి ముందుకు సాగారు... గత ఐదేళ్లు కమిషన్ల కక్కుర్తి తో నందిగామ మున్సిపాలిటీని వైసీపీ భ్రష్టు పట్టించింది..

రాబోయే కాలంలో కూటమి నేతృత్వంలో నందిగామ మున్సిపాలిటీని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తాం. మున్సిపల్ చైర్ పర్సన్ మండవ కృష్ణకుమారి మాట్లాడుతూ అధిష్ఠానం, ఎమ్మెల్యే సౌమ్యకి ధన్యవాదాలు... నాకు సహకరించిన నా తోటి కౌన్సిలర్లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. నందిగామ మున్సిపాలిటీ అభివృద్ధికి కృషి చేస్తాను అని హామీ ఇచ్చారు.

# బీసీల గౌరవం కోసమే కుల సర్వే-2024

- సీఎం రేవంత్ రెడ్డి



హైదరాబాద్, మహానాడు: దేశంలో బలహీనవర్గాలకు సంబంధించి ఇప్పటి వరకు సహేతుకమైన సమాచారం లేదు. దీంతో రిజర్వేషన్ల అమలు చేసే క్రమంలో ఇబ్బందులు తలెత్తుతున్న పరిస్థితి ఉంది. 1931 తరువాత భారతదేశంలో ఇప్పటి వరకు బలహీన వర్గాల సంఖ్య ఎంతో తేల్చలేదని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు. సామాజిక, ఆర్థిక, ఉపాధి, విద్య రాజకీయ కుల సర్వే-2024 నివేదిక అసెంబ్లీలో ప్రవేశపెట్టిన సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడారు. జనాభా లెక్కల్లోనూ బలహీనవర్గాల లెక్కలు పొందుపరచలేదు. అందుకే భారత్ జోడో యాత్ర సందర్భంగా రాహుల్ గాంధీ రాష్ట్రంలో కులగణన చేస్తామని మాట ఇచ్చారు. ఇచ్చిన మాట ప్రకారం రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రాగానే కులగణనపై అసెంబ్లీలో తీర్మానం చేశాం. కులగణన ప్రక్రియను పూర్తి చేసి మంగళవారం నివేదికను సభలో ప్రవేశపెట్టామన్నారు. సీఎం ఇంకా ఏమన్నారంటే..

ప్రతీ గ్రామంలో, తండాల్లో ఎన్యూమరేటర్లు పకడ్బందీగా వివరాలు సేకరించారు. ప్రతీ 150 ఇళ్ళను ఒక యూనిట్ గా గుర్తించి ఎన్యూమరేటర్లను కేటాయించి వివరాలు సేకరించాం. 76 వేల మంది డేటా ఎంట్రీ ఆపరేటర్లు 36 రోజులు కష్టపడి ఈ నివేదికను రూపొందించారు. రూ.160 కోట్లు ఖర్చుచేసి ఒక నిర్దిష్టమైన పకడ్బందీ నివేదిక రూపొందించాం. పూర్తిస్థాయి చట్టబద్ధత కల్పించేందుకు కేబినెట్ ఆమోదం తరువాత సభలో ప్రవేశపెట్టాం. 56 శాతం ఉన్న బీసీలకు సముచిత గౌరవం కల్పించేందుకు ఈ నిర్ణయం తీసుకున్నాం.

# సమస్యల పరిష్కారమే కూటమి అజెండా

- ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి వెల్లడి



ఆమడగూరు, మహానాడు: ప్రజల సమస్యల పరిష్కారమే కూటమి అజెండా అని పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం జరిగిన ఆమడగూరు మండల పరిషత్ సర్వసభ్య సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడారు. మండలంలోని ఏ గ్రామంలో కూడా మంచినీటి సమస్య రాకుండా స్థానిక సర్పంచ్ లు, సంబంధిత అధికారులు ప్రత్యేక చొరవ తీసుకోవాలని కోరారు. ముఖ్యంగా గ్రామాల్లో మంచినీరు, విద్యుత్, రోడ్లు, డ్రైనేజీ పనుల్లో స్థానిక ప్రజాప్రతి నిధులు ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. పార్టీలకతీతంగా ప్రజలకు అభివృద్ధి జరగాలని ఎమ్మెల్యే పేర్కొన్నారు. అదే విధంగా ప్రజల సమస్యల కోసం ప్రభుత్వ కార్యాలయాలకు వచ్చిన వారిని వాటిని పరిష్కారం చూపకుండా అదే పనిగా తిప్పుకోవద్దని హెచ్చరించారు.

# సిబ్బంది, నిధులు కేటాయించి, రెవెన్యూ ఉద్యోగులపై పని ఒత్తిడి తగ్గించాలి

- ఏపీ రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ డిమాండ్



విజయవాడ, మహానాడు: రెవెన్యూ శాఖకు జిల్లాల్లో సరిపడా సిబ్బంది లేక పనిఒత్తిడితో ఉద్యోగులు ఉక్కిరిబిక్కిరి అవుతున్నారని, అంతేకాకుండా నిధుల కొరత పెనుసవాళ్ళుగా మారాయని, వీటిని అధిగమించడంలో తీవ్రమైన మానసిక ఇబ్బందులను ఉద్యోగులు ఎదుర్కొంటున్నారని ఏపీ రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ ఆందోళన వ్యక్తం చేసింది. స్థానిక రెవెన్యూ భవనంలో ఆంధ్రప్రదేశ్ రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ రాష్ట్ర శాఖ కార్యవర్గ సమావేశం బొప్పరాజు వెంకటేశ్వర్లు అధ్యక్షతన మంగళ వారం జరిగింది. ఈ సమావేశంలో ప్రధానంగా రెవెన్యూ శాఖ ఎదుర్కొం టున్న ఇబ్బందులు, వాటి పరిష్కారాలు విషయమై సుదీర్ఘమైన చర్చలు జరిపిన పలు తీర్మానాలు ఏకగ్రీవంగా ఆమోదించారు. ఈ సందర్భంగా అసోసియేషన్ ప్రతినిధులు మాట్లాడారు.

కొత్తగా ఏర్పాటైన జిల్లాలు, డివిజన్లలో పూర్తి స్థాయిలో సిబ్బంది లేకపోవడంతో పనిఒత్తిడి అధికంగా ఉందని, ఎనిమిది సెక్షన్లుగా ఉండాల్సిన కలెక్టరేట్లను కేవలం మూడు లేదా నాలుగు సెక్షన్లకు కుదించి, సిబ్బంది నియామకం జరుపకుండా పాత జిల్లా కలెక్టరేట్లలో సిబ్బందినే సర్దిబాటు చేయడం వలన ఉద్యోగులు విపరీతమైన పనిభారం ఎదుర్కొం టున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఇంకా, వారు ఏమన్నారంటే.. జిల్లాల పునర్విభజన అనంతరం మండలాల సంఖ్య తగ్గినప్పటికీ, జిల్లా కలెక్టరేట్లలోని పని విధానంలో ఎటువంటి మార్పులురావు గనుక, నిర్ణీత గడువులోగా ప్రభుత్వానికి నివేదికలు సమర్పించడంలో జిల్లా యంత్రాంగం తీవ్ర అసౌకర్యానికి గురవుతోంది. మండల వ్యవస్థ ఏర్పాటు నాటికి అప్పటి జనాభా ప్రాతిపదికన ఏర్పాటు చేసిన సిబ్బందినే ఇప్పటికీ కొనసాగిస్తున్నారు, దాని వాల్ల పని భారం పెను సవాల్ గా మారింది. జనాభా ప్రాతిపదికన, పని భారం ఆధారంగా ప్రతి మండల/డివిజన్/కలెక్టర్ కార్యాలయాల్లో సిబ్బందిని పెంచాలి లేదా కొత్త మండలాలు ఏర్పాటు చేయాలి. ఉద్యోగులకు శిక్షణ తరగతులు నిర్వహించే బాధ్యతను ఇటు అధికారులు అటు ప్రభుత్వాలు విస్మరించారు. సిబ్బందిలో నాణ్యత లోపించి వారు మానసిక ఒత్తిడికి గురౌతున్నారు.

మీసేవలు ఉన్న సమయంలో జారీ అయిన ప్రతీ ఒక్క ధ్రువీకరణ పత్రానికి తహశీల్దారు కార్యాలయ స్టేషనరీ ఖర్చుల నిమిత్తం ఏడు వేలు కేటాయించేవారు. ఇప్పుడు తహసీల్దారు కార్యాలయ స్టేషనరీ ఖర్చులకు ఒక్క రూపాయి కూడా కేటాయిచడం లేదు. విపరీతంగా పెరిగిపోతున్న కోర్టు కేసులు/ కంటెంప్ట్ కేసులలో కౌంటర్లు వేయడానికి లక్షలాది రూపాయలు తమ జీతల నుండి చెల్లిస్తున్నారు. 132 తహశీల్దార్ ఆఫీసులు, ఎనిమిది రెవిన్యూ డివిజన్ అధికారుల కార్యాలయాలు శిథిలావస్థలో ఉన్నాయి.

# ఆంధ్రాలో కూడా కులగణన అవసరం

- ఏపీసీసీ చీఫ్ వైఎస్ షర్మిలా రెడ్డి డిమాండ్

విజయవాడ, మహానాడు: తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన కులగణన దేశానికే ఆదర్శం. ఇదో చారిత్రాత్మక ఘట్టం. ఈ సర్వే యావత్ భారతావనికి దిక్సూచి. దేశ భవిష్యత్ కోసం రాహుల్ గాంధీ దూరదృష్టికి ఇదొక నిదర్శనమని ఏపీసీసీ చీఫ్ వైఎస్ షర్మిలా రెడ్డి అన్నారు. ఈ మేరకు ఆమె మంగళవారం మీడియాతో మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర జనాభాలో 56 శాతం బీసీలు, 17 శాతం ఎస్సీలు, 10 శాతం ఎస్టీలు అంటే దాదాపు 90 శాతం వెనుకబడిన, బలహీన వర్గాల ప్రజలే ఉండటం విస్మయపరిచిన అంశం అని



అన్నారు. ఇంకా, ఆమె ఏమన్నారంటే.. ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ పక్షాన కూటమి ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం. ఏపీలో కూడా ఇదే పరిస్థితి ఉంటుందని నమ్ముతున్నాం. ఆంధ్రాలో కూడా కులగణన చేపట్టాలి. ఐదున్నర కోట్ల రాష్ట్ర జనాభాలో వెనుకబడిన వర్గాల వారి సంఖ్య తేల్చాలి. కుల వివక్షకు గురవుతున్న బలహీన వర్గాల ప్రజలు ఎంతమంది ఉన్నారో లెక్కలు తీయాలి. మనమెంతో మనకంతా అన్నట్లుగా.. రాజకీయ, సామాజిక, విద్యా, ఉద్యోగాలలో వారి వాటా వారికి దక్కాలి. జనాభా ప్రాతిపదికన న్యాయంగా రిజర్వేషన్లు అమలు కావాలి. గత వైసీపీ ప్రభుత్వం ఎన్నికల ముందు కులగణన చేపట్టినా.. బీజేపీ దత్తపుత్రుడు, మాజీ ముఖ్యమంత్రి జగన్ ఆ సర్వే వివరాలు తొక్కిపెట్టారు. బయటకు రాకుండా జాగ్రత్తపడ్డారు. బీజేపీ డైరెక్షన్ లోనే సర్వే రిపోర్టు బయటకు పొక్కకుండా కుట్ర చేశారు. ఇక దేశ వ్యాప్తంగా కులగణన చేపట్టాలని రాహుల్ గాంధీ డిమాండ్ చేస్తుంటే.. రిజర్వేషన్లు రద్దుకు కుట్ర అని బీజేపీ తప్పు దారి పట్టి స్తోంది. బీజేపీ ఉచ్చులో మీరు పడవద్దని.. వెంటనే ఏపీలో కూడా కులగణన చేపట్టాలని ముఖ్యమంత్రి చంద్రబాబుని డిమాండ్ చేస్తున్నాం.



# ఏపీలో కొత్తగా 6 ఎయిర్‌పోర్ట్‌లు!

- రూపు రేఖలు మారనున్న పల్నాడు, కోస్తాంధ్ర
- 4 ఎయిర్‌పోర్టులపై ప్రీ ఫీజిబిలిటీ
- అభివృద్ధికి రెండు గుర్తించిన కూటమి సర్కారు
- రాజ్యసభలో మురళీధర్ మొహోల్ వెల్లడి

న్యూఢిల్లీ: ఆంధ్రప్రదేశ్‌లో కొత్త ఎయిర్‌పోర్టుల ఏర్పాటుపై కేంద్రం కీలక ప్రకటన చేసింది. రాష్ట్రంలో ఆరు కొత్త ఎయిర్‌పోర్టులపై ప్రీ ఫీజిబిలిటీ అధ్యయనం చేసినట్టు పౌర విమానయాన శాఖ సహాయమంత్రి మురళీధర్ మొహోల్ వెల్లడించారు. రాజ్యసభలో టీడీపీ ఎంపీ బీదమస్తాన్‌రావు యాదవ్ అడిగిన ప్రశ్నకు సమాధానం చెప్పారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం విజ్ఞప్తి మేరకు శ్రీకాకుళం, పల్నాడు జిల్లా నాగార్జునసాగర్, ప్రకాశం జిల్లా ఒంగోలు, చిత్తూరు జిల్లా కుప్పంలో ఎయిర్‌పోర్టులపై ఎయిర్‌పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా ప్రీ ఫీజిబిలిటీ అధ్యయనం చేశారని చెప్పారు. కాకినాడ జిల్లా తుని-అన్నవరం, పశ్చిమగోదావరి జిల్లా తాడేపల్లి గూడెంలను కూడా గ్రీన్‌ఫీల్డ్ ఎయిర్‌పోర్టుల అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం గుర్తించిందన్నారు.

ఆంధ్రప్రదేశ్ రాజధానికి అవసరమైన సాయం కోసం 1.5 మిలియన్ డాలర్ల గ్రాంటు ఇవ్వడానికి ఆసియా అభివృద్ధి బ్యాంకు(ఏడీబీ) డిసెంబరు 12న ఆమోదం తెలిపినట్టు కేంద్ర ఆర్థికశాఖ సహాయ మంత్రి పంకజ్‌చౌదరి తెలిపారు. టీడీపీ విశాఖపట్నం ఎంపీ శ్రీభరత్ అడిగిన ప్రశ్నకు లోక్‌సభలో సమాధానం ఇచ్చారు. ఆ 1.5 మిలియన్ డాలర్ల నిధులు ఇంకా విడుదల కావాల్సి ఉందన్నారు.

జర్మనీకి చెందిన కేఎఫ్‌డబ్ల్యూతో ఒప్పందం ప్రకారం ఆ సంస్థ 20 మిలియన్ యూరోల గ్రాంట్ ఇవ్వడానికి ఆమోదం తెలపగా.. అందులో 5.57 మిలియన్ యూరోలను గత డిసెంబర్‌లో ఏపీ ప్రభుత్వానికి విడుదల చేసినట్టు తెలిపారు. అంతేకాదు 2022 మార్చి నాటికి ఆంధ్రప్రదేశ్ డిజాస్టర్ రికవరీ ప్రాజెక్టు కోసం ప్రపంచబ్యాంకు 141.4 మిలియన్ డాలర్ల రుణం అందించినట్టు తెలిపారు. ఆంధ్రప్రదేశ్‌కు గత జనవరి వరకు కేంద్ర పన్నుల్లో వాటా కింద రూ.43,472.06 కోట్లు విడుదల చేసినట్టు పంకజ్‌చౌదరి వివరించారు.

# కబ్జాలపై కఠిన చర్య!

- జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి సవిత హెచ్చరిక




కడప జిల్లాలో అమలు చేస్తున్న ప్రభుత్వ సంక్షేమ మరియు అభివృద్ధి పథకాల అమలుపై కడప జిల్లా కలెక్టర్ వారి కార్యాలయంలో జిల్లా శాసనసభ్యులు, ఎమ్మెల్సీలు, మరియు జిల్లా అధికారులతో కలిసి సమీక్షించిన కడప జిల్లా ఇంచార్జి మంత్రి వర్యులు ,రాష్ట్ర బీసీ సంక్షేమ చేనేత జౌళి శాఖా మంత్రి వర్యులు సవితమ్మ

కడప, మహానాడు: జిల్లాలో జరిగిన భూ కబ్జాలపై విచారణ చేపడుతున్నామని, ఎవరినీ ఉపేక్షించేది లేదని, కఠిన చర్య ఉంటుందని జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి ఎస్.సవిత హెచ్చరించారు. రాబోయే వేసవి దృష్ట్యా జిల్లాలో మంచినీటి కల్పనకు అధిక ప్రాధాన్యమిస్తున్నామన్నారు. త్వరలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, తల్లికి వందనం, రైతులకు ఆర్థికసాయం పథకాలు అమలు చేయనున్నట్టు వెల్లడించారు. కలెక్టరేట్ల లో మంగళవారం జరిగిన డీఆర్సీ సమావేశం అనంతరం నిర్వహించిన విలేకరుల సమావేశంలో మంత్రి మాట్లాడారు.

కడపలో తాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను సమావేశంలో ఆదేశించామని, గత ప్రభుత్వ హయాంలో జగన్ సొంత నియోజక వర్గం పులివెందుల పట్టణంలో తీవ్ర మంచినీటి కొరత ఏర్పడిందన్నారు. ఎన్డీయే పాలనలో పులివెందు వాసులకు నీటి కష్టాలు రాకుండా చర్యలు తీసుకుంటున్నామన్నారు. త్వరంలో మూడు సూపర్ సిక్స్ పథకాలు అమలు చేయనున్నట్లు మంత్రి వెల్లడించారు. రాజధాని అమరావతి, పోలవరం పనులు ఇప్పటికే ప్రారంభమయ్యా యన్నారు. జిల్లాలో వేల ఎకరాల్లో భూములు అన్యాక్రాంతయ్యాయని, గత ప్రభుత్వ హయాంలో కడపలో కబ్జాలకు అంతేకుండా పోయిందన్నారు. ప్రభుత్వ భూములు, అటవీ భూములను కబ్జాలు చేశారన్నారు. తమ ప్రభుత్వం కబ్జాలపై కఠినంగా వ్యవహరిస్తోందని తెలిపారు. భూ సమస్యల పరిష్కారానికి రాష్ట్రమంతంటా రెవెన్యూ సదస్సులు నిర్వహించామన్నారు. ఈ సదస్సుల్లో వచ్చిన వినతులకు పరిష్కారాలు సైతం చూపుతున్నా మన్నారు. కడప జిల్లాలో నిర్వహించిన రెవెన్యూ సదస్సులకు 12,425 వినతులు రాగా, వాటిలో 3,884 దరఖాస్తులకు పరిష్కారాలు చూపామ న్నారు. మిగిలిన అర్జీలకు త్వరలో పరిష్కారాలు చూపుతామని మంత్రి సవిత తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా శాసన సభ్యులు, ఎమ్మెల్సీ లు, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# విద్యారంగ సమస్యలకు లోకేష్ పరిష్కారాలు

- చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు




వినుకొండ, మహానాడు: ఏళ్లుగా మరుగున పడిన విద్యారంగం సమస్యలకు మంత్రి లోకేష్ స్వల్ప వ్యవధిలోనే పరిష్కారాలు చూపిస్తున్నారని ప్రభుత్వ చీఫ్ విప్, వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు అన్నారు.. వినుకొండ ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు ఒక్క వాట్సాప్ మెస్సేజ్ చేస్తే రాష్ట్రం మొత్తం మధ్యాహ్న భోజనం పథకం పునఃప్రారంభించడం, ఫీజు బకాయిల చెల్లింపు, మౌలిక వసతుల కల్పన, బోధనా సిబ్బంది నియామకాలే అందుకు నిదర్శనం అన్నారు. మంగళవారం వినుకొండ ప్రభుత్వ జూనియర్ కళాశాల 56వ వార్షికోత్సవం ఘనంగా జరిగింది. ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు ముఖ్య అతిథిగా పాల్గొని, మాట్లాడారు. ఏడు నెలల్లోనే రూ.6 లక్షల కోట్ల పెట్టుబడులు తీసుకొచ్చారని, వీటి ద్వారా యువతకు నాలుగు లక్షలకుపైగా ఉద్యోగాలు రాబోతున్నాయని చెప్పారు. వైసీపీ పాలనలో లక్షల కోట్లు దోచుకున్నారని, పేద విద్యార్థుల ఫీజులు పెండింగ్ పెట్టి పోయారని కూటమి వచ్చాక ఆర్థికంగా ఎన్ని ఇబ్బందులున్నా రీ యింబర్స్‌మెంట్ ఆఫ్ ట్యూషన్ ఫీజు తొలి విడత మొత్తాన్ని విడుదల చేశారన్నారు. మొదట 571.96 కోట్లు ఇచ్చారని, ఈవారంలో మరో 216 కోట్లు ఇస్తున్నారని తెలిపారు.

జనం గుండె చప్పుడు
# మహానాడు
5
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ || బుధవారం 05, ఫిబ్రవరి 2025

## తెలంగాణ సెక్రటేరియట్‌ను పేల్చేస్తా..

**- సయ్యద్ మీర్ మహ్మద్ అలీ బెదిరింపు**



హైదరాబాద్, మహానాడు: తెలంగాణ సెక్రటేరియట్ ను పేల్చేస్తానని లంగర్ హౌజ్ కు చెందిన సయ్యద్ మీర్ మహ్మద్ అలీ బెదిరించాడు.

నిందితుడు మూడు రోజుల నుంచి ఫోన్ చేస్తూ ఈ చర్యకు దిగాడు. ఓ దర్గాకు సంబంధించి సమస్యపై ప్రభుత్వానికి తాను అర్జీ పెట్టుకున్నానని, అధికారులు స్పందించక పోవడంతో అధికారులను బెదిరిస్తున్నాడు. ఎస్పీఎఫ్ పోలీసులు నిందితుడి ఆచూకీ తెలుసుకొని అదుపులోకి తీసుకున్నారు. ఈ సమయంలో పోలీసులు, సెక్రటేరియట్ అధికారులతో వాగ్వాదానికి దిగాడు. ఎందుకు ఫోన్ చేశాడన్న కోణంలో సైఫాబాద్ పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.





## సమన్వయంతో పనిచేసి విజయం సాధిస్తాం

◆ **'పశ్చిమ' ఇన్‌ఛార్జి మంత్రి గొట్టిపాటి రవికుమార్**

భీమవరం, మహానాడు: తూర్పు, పశ్చిమ ఉమ్మడి జిల్లా ఎమ్మెల్సీ పట్టభద్రుల శాసన మండలి అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖరం విజయానికి కూటమి నాయకులు సమన్వయంతో ప్రణాళిక బద్ధంగా పనిచేస్తూ విజయం సాధించాలని జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి, ఏపీ విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ పిలుపునిచ్చారు. పశ్చిమ గోదావరి జిల్లా ఎన్డీఏ కూటమి సమన్వయ కమిటీ సమావేశం మంగళవారం పశ్చిమగోదావరి జిల్లా టిటీడీపీ అధ్యక్షుడు మంతెన రామరాజు అధ్యక్షతన భీమవరంలో జరిగింది. ముఖ్య అతిథిగా విచ్చేసిన మంత్రి మాట్లాడారు. టీడీపీ రాష్ట్ర పొలిట్ బ్యూరో సభ్యుడు ఆచంట ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ మాట్లాడుతూ కూటమి నాయకులు ప్రభుత్వ , ప్రైవేటు కళాశాలలోని ఉద్యోగులను నిరుద్యోగ పట్టభద్రులను కలిసి ఎన్డీఏ ప్రభుత్వ పనితీరును వివరించి మొదటి ప్రాధాన్యత ఓటును అభ్యర్థిస్తూ ప్రచారాన్ని నిర్వహించాలని కోరారు.

నరసాపురం ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్ మాట్లాడుతూ ఎమ్మెల్సీ అభ్యర్థి విజయానికి ఉమ్మడి పార్టీల నాయకులతో కలిసి పనిచేస్తూ వారి సలహాలు సూచనలతో అత్యధిక మెజార్టీని సాధిస్తామన్నారు. టీడీపీ రాష్ట్ర పొలిట్ బ్యూరో సభ్యురాలు, భీమవరం నియోజకవర్గ ఇన్‌ఛార్జి తోట సీతారామలక్ష్మి మాట్లాడుతూ త్వరలోనే విభజన కమిటీలతో ప్రచారాన్ని వేగవంతం చేస్తామన్నారు. ఏపీఐఐసీ ఛైర్మన్, జిల్లా టీడీపీ అధ్యక్షుడు మంతెన రామరాజు మాట్లాడుతూ పట్టభద్రుల జాబితాలోని ప్రతి 30 మంది ఓటర్లకు కూటమి ప్రతినిధిని నియమించి స్థానిక నాయకులతో ప్రచారం నిర్వహించాలని తెలిపారు. కూటమి అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖరం మాట్లాడుతూ జిల్లాలోని అన్ని నియోజకవర్గాలకు, గ్రామాలు, ప్రాంతాల వారీగా ఓటర్ల జాబితా అందిస్తామని, ప్రతి పట్టభద్రుల ఓటర్‌ను కలిసి వారి సెల్ నెంబర్ నమోదు చేసి వారికి కరపత్రాలను ఇస్తూ ఓట్లు అభ్యర్థించాలన్నారు. ఉమ్మడి ప.గో. గోదావరి జిల్లా జనసేన పార్టీ అధ్యక్షుడు కొటికలపూడి గోవిందరావు మాట్లాడుతూ ఎన్డీఏ ప్రభుత్వ విజయాలను వివరిస్తూ విస్తృత రీతిలో సోషల్ మీడియా ఇతర ప్రచారాలతో పట్టభద్రుల ఓటును కూటమి అభ్యర్థికి వచ్చేలా మలుచుకోవాలన్నారు. బీజేపీ జిల్లా అధ్యక్షురాలు శ్రీదేవి మాట్లాడుతూ కూటమి పార్టీల నాయకులతో బిజెపి కార్యకర్తలు నాయకులు కలిసి పనిచేసి అభ్యర్థి విజయానికి కృషి చేస్తామన్నారు.

సమావేశంలో కాపు కార్పొరేషన్ ఛైర్మన్ కొత్తపల్లి సుబ్బారాయుడు, కన్స్యూమర్ ప్రొటెక్షన్ సేల్ ఛైర్మన్ పీతల సుజాత, క్షత్రియ కార్పొరేషన్ ఛైర్మన్ వేగేశ్న కనకరాజుసూరి, బిజెపి జిల్లా యువ మోర్చా అధ్యక్షుడు వినోద్, టీడీపీ, జనసేన, బీజేపీ ఏడు నియోజకవర్గాల ఇన్‌ఛార్జీలు పొత్తూరి ఆంజనేయరాజు, వలవల మల్లికార్జునరావు (బాబ్జి), జుత్తిగ నాగరాజు, మాజీ ఎమ్మెల్సీ అంగర రామ్మోహన్రావు, టిడిపి రాష్ట్ర కోశాధికారి మెంటే పార్థసారథి టిడిపి రాష్ట్ర కార్యదర్శులు కోళ్ల నాగేశ్వరరావు వెంట్ర శ్రీనివాస్ పిచ్చెట్టి బాబు ఎన్డిఏ కూటమి రాష్ట్ర జిల్లా కార్యవర్గ సభ్యులు, నియోజకవర్గ కన్వీనర్లు, తదితర నాయకులు పాల్గొన్నారు.



కడప నగరంలోని దేవునికడపలో రథసప్తమి పర్వదినం సందర్భంగా శ్రీ వేంకటేశ్వర స్వామి వారి ఆలయంలో స్వామివారికి మంగళవారం విశేష పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పొలిట్ బ్యూరో సభ్యుడు, కడప జిల్లా అధ్యక్షుడు ఆర్.శ్రీనివాస రెడ్డి, విప్, కడప ఎమ్మెల్యే ఆర్.మాధవి, టీడీపీ డివిజన్ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.



బంటుమిల్లి గ్రామంలో టిడిపి, జనసేన, బిజెపి మండల అధ్యక్షులు, కార్యదర్శులు, యూనిట్, క్లస్టర్ ఇన్‌ఛార్జీలతో మంగళవారం ఆత్మీయ సమావేశం జరిగింది. పెడన ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్, ఎమ్మెల్సీ, ఎన్నికల పరిశీలకుడు గొట్టుముక్కల రఘురామరాజు పాల్గొన్నారు. ఉమ్మడి కృష్ణా, గుంటూరు జిల్లాల పట్టభద్రుల కూటమి అభ్యర్థి ఆలపాటి రాజేంద్ర ప్రసాద్‌కి మంచి మెజారిటీ సాధించేలా పెడన నియోజకవర్గ పరిధిలోని నాయకత్వం బాధ్యత వహించాలని ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్ కోరారు. నియోజకవర్గంలోని ప్రతి మండలంలో 30 మంది ఓటర్లకు ఒక ఇన్‌ఛార్జి నియమించేలా మండల నాయకులు చూడాలని కోరారు.




ఏపీ విద్యా, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ మంగళవారం ఢిల్లీ చేరుకున్నారు. విమానాశ్రయంలో ఎంపీలు కేశినేని చిన్ని, గంటి హరీష్ మాధుర్, సానా సతీష్, పుట్టా మహేష్ కుమార్ స్వాగతం పలికారు.



ఏలేశ్వరం మండలం పెద్దనాపల్లి గ్రామంలో గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీఎన్నికల ప్రచారంలో పాల్గొన్న గౌరవ శాసన సభ్యురాలు వరపుల సత్యప్రభ రాజా.. ఉభయగోదావరి జిల్లాల గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థిగా ఎన్డీఏ కూటమి తరపున పోటీ చేస్తున్న ప్రేరాబత్తుల రాజశేఖరంకి మొదటి ప్రాధాన్యత ఓటేసి గెలిపించాలని ఈ సందర్భంగా ఓటర్లను కోరారు.



ఉభయ గోదావరి జిల్లాల పట్టభద్రుల ఎన్డీఏ కూటమి అభ్యర్థి పేరాబత్తులు రాజశేఖర్‌కి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరుతూ కాకినాడ సిటీ నియోజకవర్గ ఓటర్లను అభ్యర్థిస్తున్న శాసనసభ్యులు వనమాడి కొండబాబు




ఎంసీఆర్ హెచ్ ఆర్ డి వెబ్ సైట్‌లో సమగ్ర కుటుంబ సర్వే రిపోర్ట్‌ను డిలీట్ చేసిన అధికారులు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తెలంగాణ సీఎంఓపై ఆసక్తికరమైన ట్వీట్.. సమగ్ర కుటుంబ సర్వేను అసెంబ్లీలో కేటీఆర్ చూపించిన నేపథ్యంలో సైట్ నుండి డిలీట్ చేసిన అధికారులు. వెల్ డన్ తెలంగాణ సీఎంఓ.. వాట్ ఏ ఫెంటాస్టిక్ పెర్ఫార్మన్స్ అంటూ హెద్దేవా చేస్తూ ట్వీట్

## రథసప్తమి ఏర్పాట్లపై భక్తులు హర్షం

● **టిటిడి అధికారులు, సిబ్బంది, పోలీసులు, జిల్లా యంత్రాంగం సేవలు, శ్రీవారి సేవకుల సేవలను కొనియాడిన ఛైర్మన్ బీఆర్ నాయుడు**

తిరుమల,మహానాడు: తిరుమలలో రథసప్తమి సందర్భంగా మంగళవారం సాయంత్రం కల్పవృక్ష వాహనం అనంతరం మాడ వీధుల్లో టిటిడి ఛైర్మన్ శ్రీ బీఆర్ నాయుడు, పలువురు పాలకమండలి సభ్యులు, టిటిడి ఈవో శ్రీ జె శ్యామల రావు, అదనపు ఈవో శ్రీ సిహెచ్ వెంకయ్య చౌదరి, జేఈవో వి వీరబ్రహ్మంల ముందు భక్తులు హర్షం వ్యక్తం చేశారు.

ఈ సందర్భంగా టిటిడి ఛైర్మన్ బీఆర్ నాయుడు మాట్లాడుతూ నాలుగు మాడ వీధుల్లో భక్తులు సౌకర్యార్థం టిటిడి అధికారులు, సిబ్బంది, పోలీసులు, జిల్లా యంత్రాంగం, శ్రీవారి సేవకులు విశేషంగా సేవలు అందించారన్నారు. వందకు వంద శాతం అద్భుతంగా సౌకర్యాలు కల్పించారని, ఇదే పద్ధతిలో వచ్చే సంవత్సరం కూడా అందించాలని భక్తులు కోరారన్నారు. అందుకు తగ్గట్టుగా భక్తులు సంతృప్తి చెందేలా సౌకర్యాలు కల్పిస్తామని ఛైర్మన్ తెలిపారు.

అంతకుముందు టిటిడి యంత్రాంగం సమిష్టిగా సౌకర్యాలను అందించారని భక్తులు కొనియాడారు. చెన్నై, బెంగళూరు, కొయంబత్తూరు, కంచి, హైదరాబాద్ , అనకాపల్లి, నెల్లూరు , విజయవాడ, అనంతపురం , కర్నూలు, బళ్ళారి తదితర ప్రాంతాల వచ్చిన భక్తులు టిటిడి ఛైర్మన్, టిటిడి ఈవో, అదనపు ఈవో లను వ్యక్తిగతంగా కలిసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా తమిళనాడు, కర్నాటక, తెలంగాణ రాష్ట్రాలకు చెందిన పలువురు భక్తులు తమకు అందిన సౌక ర్యాలపై ఆనందం వ్యక్తం చేశారు.



గ్యాలరీలలోకి అన్నప్రసా దాలు, తాగునీరు, పాలు, మజ్జిగ, బాదం పాలు, శెనగలు క్రమం తప్పకుండా అందాయన్నారు. పారిశుద్ధ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించారన్నారు. మరుగుదొడ్లు ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచారని తెలిపారు. శ్రీవారి సేవకులు అవిశ్రాంతంగా సేవలు అందించారని టిటిడి ఛైర్మన్, ఈవో, అదనపు ఈవో ముందు భక్తులు అభినందనలు తెలిపారు. నాలుగు మాడ వీధుల్లో వాహన సేవల్లో శ్రీ మలయప్ప స్వామి వారిని ప్రశాంతంగా దర్శించుకున్నామన్నారు.

ఈ కార్యక్రమంలో పలువురు పాలకమండలి సభ్యులు శ్రీమతి పనబాక లక్ష్మి, శాంతా రామ్, సదాశివ రావు, టిటిడి జేఈవో వి వీరబ్రహ్మం, సివిఎస్వో మణికంఠ చందోలు, పలువురు అధికారులు పాల్గొన్నారు.




కడప జిల్లా కడప పట్టణం నందు ఇంటర్ నేషనల్ ఢిల్లీ పబ్లిక్ స్కూల్ లో 37 వ స్పోర్ట్స్ డే సెలబ్రేషన్ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా హాజరైన కడప జిల్లా ఇంచార్జి మంత్రివర్యులు, రాష్ట బీసీ సంక్షేమ చేనేత జౌళి శాఖామంత్రి వర్యులు శ్రీమతి సవితమ్మ ,కడప జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ,పొలిట్ బ్యూరో సభ్యులు శ్రీనివాసరెడ్డి , ఎమ్మెల్యే మాధవి ..

## అంబేద్కర్ ఆశయాలు సాధిస్తాం

**- ఎస్సీ ఉపకులాల వర్గీకరణ ప్రకటన సందర్భంగా అసెంబ్లీలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి**

హైదరాబాద్: మూడు దశాబ్దాలుగా ఎస్సీ వర్గీకరణకు పోరాటం చేస్తున్నారు. సుప్రీం కోర్టు తీర్పు మేరకు వర్గీకరణకు శాశ్వత పరిష్కారం తీసుకురావాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. దళితులకు అన్ని రంగాల్లో అపార అవకాశాలు కల్పించింది కాంగ్రెస్ పార్టీ. నేను 20 ఏళ్లుగా రాజకీయాల్లో ఉన్నా. నా రాజకీయ జీవితంలో నాకు ఆత్మసంతృప్తిని కలిగించిన రోజు ఇది. ఇలాంటి అవకాశం నాకు రావడం సంతోషం. చరిత్రపుటల్లో ఇది శాశ్వతంగా నిలిచిపోతుంది. వర్గీకరణకు సమస్యకు శాశ్వత పరిష్కారం చూపడానికి రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ ఉపకులాల



వర్గీకరణ అమలుకు చర్యలు చేపట్టింది. అతి తక్కువ సమయంలో సంక్లిష్టమైన సమస్యకు పరిష్కారం చూపడానికి కృషి చేసిన అందరికీ అభినందనలు. ఆనాడు ఎస్సీ ఉపకులాల వర్గీకరణకు అడ్జర్న్ మోషన్ అందిస్తే నన్ను సభ నుంచి బయటకు పంపించారు. కానీ ఈనాడు సభా నాయకుడిగా వర్గీకరణ అమలుకుకు సభలో నిర్ణయం తీసుకుంటున్నాం. ఇది బాబాసాహెబ్ అంబేద్కర్ అందించిన రాజ్యాంగం వల్లే సాధ్యమైంది.

రంగుల గోడలు.. అద్దాల మేడలు కాదు.. చివరి పేదవాడికి సంక్షేమ ఫలాలు అందించాలన్న అంబేద్కర్ ఆశయానికి అనుగుణంగా మా ప్రభుత్వం పనిచేస్తోంది. ఇందుకు సభ్యులందరి సహకారం ఉండాలని కోరుతున్నా.

## వైసీపీ పూర్తిగా కనుమరుగవడం ఖాయం

**- బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి సాధినేని యామిని**

విజయవాడ: విభజన చట్టంలోని హామీలను 90% నెరవేర్చాం. ఈ బడ్జెట్ రాష్ట్రానికి ఎంతో మేలు చేస్తుంది. కేంద్ర బడ్జెట్ అన్ని వర్గాల వారికి మేలుచేసేలా ఉంది. పేద, మధ్య తరగతి ప్రజలకు వికసిత భారత్ ఫలాలు అందేలా ఉన్నాయి. కాంగ్రెస్ పార్టీ నేతలు ఓర్వలేక విమర్శలు చేస్తున్నారు

వైసిపి నాయకులు కూడా విమర్శలు చేయడం హాస్యాస్పదంగా ఉన్నాయి. వైసిపి పాలనలో కేంద్ర పథకాలకు స్టిక్కర్లు వేసుకున్నారు.గత ఐదేళ్లల్లో అద్భుతమైన పాలన అన్న వారు.. ఇప్పుడు తప్పు పడుతున్నారు. మహిళలు, రైతులు, శ్రామికుల కు ఆసరా ఇచ్చే బడ్జెట్ ఇది. లక్షలాది మందికి ఉపాధి కల్పించేలా ఆలోచన చేశారు.

12.75 లక్షల ఆదాయం వరకు ఎటువంటి పన్ను లేకుండా చేశారు. మహిళలకు 4లక్షలకోట్లు ప్రత్యేకంగా బడ్జెట్ లో కేటాయించారు. విభజన చట్టం లోని పోలవరం మొదటి దశకు గతంలో 18280 కోట్లకు పైగా నిధులిచ్చాం ఇప్పుడు మిగిలిన 12157 కోట్లను కేటాయించాం.

పోలవరం లో పి అనే పదం పలకడం చేతకాని వైసిపి నేతలు బడ్జెట్ గురించి నీతులు చెబుతున్నారు. రాజధాని నిర్మాణం కోసం గతంలో ఇచ్చిన 4853 కోట్లతో పాటు ఇటీవల 15000 కోట్లు, హడ్కో నుండి 11000 కోట్ల నిధులు కేటాయించాం. అమరావతి భ్రమరావతి అని కుట్రలు చేసి రాజధానిని నాశనం చేశారు.మీరెన్ని కుట్రలు చేసినా ప్రజలు కూటమి పక్షాన ఉన్నారు. విశాఖ ఉక్కు కోసం గతంలో గతంలో 11440 కోట్లు ఇప్పుడు 3295 కోట్లు ఇచ్చాం.

విభజన చట్టంలోని జాతీయ విద్యాసంస్థలను కూడా ఏర్పాటు చేశాం. తిరుపతి IITకి 1348 కోట్లు, తాడేపల్లిగూడెం లోని NITకి 730 కోట్లు, కర్నూల్‌లోని IIITDMకి 297 కోట్లు, విశాఖలోని IIMకి 472 కోట్లు, తిరుపతిలోని IISERకి 1492 కోట్లు, అనంతపురంలోని సెంట్రల్ యూని వర్సిటీకి 450 కోట్లు, విజయనగరంలోని గిరిజన యూని వర్సిటీకి 834 కోట్లను, మంగళగిరిలోని ఎయిమ్స్ కి 1820 కోట్లు ఇచ్చాం. విభజన చట్టంలోని విశాఖ రైల్వే జోన్ కోసం 107 కోట్లను, తిరుపతి విశాఖపట్నం విజయవాడ అంతర్జా తీయ విమానాశ్రయ అభివృద్ధికి వేల కోట్లను విడుదల చేశాం.



ప్రధాన ఎయిర్ పోర్ట్ లను అంతర్జాతీయ స్థాయిలో అభివృద్ధి చేస్తున్నారు. విశాఖ పోర్టుకు 730 కోట్లు, వివిధ ప్రాజెక్టులకు మరో 1200 కోట్లు బడ్జెట్ లో కేటాయించాం.ఇచ్చిన హామీలను అమలు చేసేలా కూటమి ప్రభుత్వం పాలన చేస్తుంది.గత ప్రభుత్వం లో అనేక కేంద్ర ప్రాజెక్టు లకు స్థలాలు కూడా ఇవ్వలేదు.

ఇచ్చిన నిధులు కూడా ఇతర అవసరాలకు మళ్లించు కున్నారు. కూటమి పాలనలో ఇలాంటి ఎన్నో ప్రాజెక్టు లు మళ్లీ పట్టాలెక్కాయి. గత ఐదేళ్లల్లో వైసిపి ప్రభుత్వం రాష్ట్రాన్ని నాశనం చేసింది. అందుకే ప్రజలు 11సీట్లకే పరిమితం చేసి ఇంట్లో కూర్చో పెట్టారు. అర్ధరాత్రి తలుపులు మూసి విభజన చేసిన కాంగ్రెస్ కు మమ్మలను విమర్శించే అర్హత లేదు.

పిల్ల కాంగ్రెస్ కూడా రాష్ట్రాన్ని నాశనం చేసి ఇప్పుడు నీతులు వల్లిస్తుంది. మోడీ ఆధ్వర్యంలో అనేక రైల్వే ప్రాజెక్టు లు, జాతీయ రహదారుల నిర్మాణం మన రాష్ట్రం లో జరిగింది.గత వైసిపి ప్రభుత్వం లో పారిశ్రామిక వేత్తలు ఎపికి రావాలంటే భయపడ్డారు. ఉన్న పరిశ్రమలు కూడా మూయించి పంపించారు. కూటమి ప్రభుత్వం వచ్చాక అనేక మంది పారిశ్రామిక వేత్త లు ఏపి వైపు చూస్తున్నారు.కేంద్రం కూడా విభజన చట్టంలో పేర్కొన్న పారిశ్రామిక వాడల అభివృద్ధికి వేల కోట్ల రూపాయల సాయం అందిస్తోంది. మేము ప్రజల కోసం, రాష్ట్రం కోసం పని చేస్తుంటే...తల్లి కాంగ్రెస్, పిల్ల కాంగ్రెస్ లు మా పై బురద జల్లుతున్నాయి. ఇలాంటి నీచ రాజకీయాలు చేస్తే... వైసిపి కి ఈసారిఆ 11 సీట్లు కూడా రావు. ఆత్మ, పరమాత్మ అనుకున్న వాళ్లు కూడా వైసిపి ని వీడుతున్నారు. ఇప్పటికే చాలా మంది వెళ్లారు..ఇంకా అనేక మంది కూటమి పార్టీ ల వైపు చూస్తున్నారు. భవిష్యత్తు లో వైసీపీ పూర్తి గా కనుమరుగవడం ఖాయం.



ప్రధాని మోదీ గారిని కలిసిన బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి .. బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి కుటుంబ సమేతంగా ప్రధాన మంత్రి నరేంద్ర మోదీని డిల్లీలో మర్యాదపూర్వకంగా కలిసారు.



జనం గుండె చప్పుడు

మహానాడు

www.mahanaadu.com

06

డిజిటల్ న్యూస్ పేపర్ || బుధవారం 05, ఫిబ్రవరి 2025 ||




కొంపెల్లిలో మంగళవారం జరిగిన తమ సోదరి చీటీ సకలమ్మ ద్వాదశ దినకర్మ కార్యక్రమానికి బి.ఆర్.ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ హాజరయ్యారు . సోదరి సకలమ్మ గారి చిత్ర పటానికి పుష్పాంజలి ఘటించి నివాళులర్పించారు. బి.ఆర్.ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ , మాజీ మంత్రి కేటీఆర్ గారు , పలువురు మాజీ మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, నాయకులు ఈ కార్యక్రమానికి హాజరై దివంగత సకలమ్మకి నివాళులర్పించారు .



## త్రికోటేశ్వర స్వామి తిరునాళ్లకు నిధులు మంజూరు చేయండి

● సీఎంను కోరిన ఎమ్మెల్యే చదలవాడ

**అమరావతి, మహానాడు:** నరసరావుపేట ఎమ్మెల్యే చదలవాడ అరవింద బాబు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడిని మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. నియోజకవర్గంలోని పలు సమస్యలు, త్రికోటేశ్వర స్వామి తిరునాళ్ల ఏర్పాట్లను సీఎంకు వివరించారు. ప్రతిష్ఠాత్మకంగా జరిపే ఈ మహోత్సవానికి నిధులను కేటాయించాల్సిందిగా కోరారు. ఎమ్మెల్యేతో పాటు డాక్టర్ రవీంద్ర వేల్పుల, సింహాద్రి యాదవ్, కనుమూరి లక్ష్మి సీఎంను కలిసిన వారిలో ఉన్నారు.

## ఆలపాటి రాజేంద్ర ప్రసాద్‌ను గెలిపించుకుందాం

● ఎమ్మెల్యే బూర్ల రామాంజనేయులు

**గుంటూరు, మహానాడు:** కృష్ణ, గుంటూరు జిల్లా పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా ప్రత్తిపాడు నియోజకవర్గంలో భారీ మెజారిటీ సాధించేందుకు ముఖ్య నాయకులతో సమావేశం మంగళవారం జరిగింది. పరిశీలకుడిగా చైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు హాజరయ్యారు. ఈ సందర్భంగా



ఎమ్మెల్యే బూర్ల రామాంజనేయులు మాట్లాడుతూ నియోజకవర్గంలో నూటికి నూరు శాతం ఓట్లు కూటమి అభ్యర్థి ఆలపాటి రాజేంద్ర ప్రసాద్ విజయానికి కలిసికట్టుగా పనిచేయాలని పిలుపునిచ్చారు.

మండల పార్టీల అధ్యక్షులు, క్లస్టర్, యూనిట్, బూత్, ప్రజా ప్రతినిధులు, పట్టభద్రులు అందరు మద్దతు ఇవ్వాలని కోరారు. వైసీపీ ప్రభుత్వంలో రాష్ట్రాన్ని అధోగతి పాలు చేసిందని, ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఉన్న చంద్రబాబునాయుడు స్వర్ణాంధ్రప్రదేశ్ ధ్యేయంగా పనిచేస్తున్నారని చెప్పారు. సీఎంకు ఈ ఎమ్మెల్సీ ఎన్నికల్లో భారీ మెజారిటీని బహుమతిగా ఇవ్వాలని కోరారు.



**దర్శి,మహానాడు:**
దర్శి నియోజకవర్గంలోని 35 మంది విభిన్న ప్రతిభావంతులకు ఆర్టీసీ పొదిలి డీఎం శంకరరావు, దర్శి నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి చేతుల మీదుగా ఉచిత బస్సు పాసులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ సిబ్బంది, నియోజకవర్గంలోని విభిన్న ప్రతిభావంతులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులకు నిధులు కేటాయించాలి

● మంత్రి లోకేష్‌ను కోరిన ఎమ్మెల్యే మాధవి

**ఉండవల్లి, మహానాడు:** గుంటూరు పశ్చిమ నియోజకవర్గంలో అసంపూర్తిగా నిలిచిపోయిన పనులకు నిధులు కేటాయించి నియోజకవర్గ అభివృద్ధికి తోడ్పాటునందించాలని మానవ వనరుల శాఖ మంత్రి నారా లోకేష్ ను ఎమ్మెల్యే గళ్ళా మాధవి కోరారు. మంగళవారం ఉండవల్లిలోని ఆయన నివాసంలో ఎమ్మెల్యే మర్యాదపూర్వకంగా కలిశారు. నియోజకవర్గంలోని అభివృద్ధి పనులను ఆయన దృష్టికి తీసుకొని వెళ్ళారు. ఈ సందర్భంగా "మీతోనే నేను – మీవెంటే



నేను" అంటూ నిత్యం ప్రజలకు, పార్టీ శ్రేణులకు అండగా ఉంటూ, నియోజకవర్గ అభివృద్ధి కోసం ఎమ్మెల్యే గళ్ళా మాధవి చేస్తున్న కృషిని, ఆమె పనితీరును నారా లోకేష్ ప్రశంసించారు. ఈ సందర్భంగా పలు అభివృద్ధి పనులకు నిధులను కేటాయించాలని ఎమ్మెల్యే మంత్రి నారా లోకేష్ ను కోరారు.

## రెడ్ బుక్ పాలనతో బెదిరించి గెలిచారు

● వైఎస్సార్సీపీ నాయకుడు వంగవీటి నరేంద్ర

**తాడేపల్లి:** అధికారంలోకి వచ్చిన నాటి నుంచి పోలీస్ వ్యవస్థను ప్రయోగించి అక్రమ కేసులతో వేధించడం చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వానికి అలవాటుగా మారిందని వైఎస్సార్సీపీ నాయకుడు వంగవీటి నరేంద్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

తాడేపల్లిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ కార్పొరేషన్, మున్సిపాలిటీలలో ఎక్కడా టీడీపీకి తగినంత బలం లేకపోయినా రెడ్ బుక్ పాలనతోనే అభ్యర్థులను బెదిరించి విజయం సాధించిందని చెప్పారు. డిప్యూటీ మేయర్ స్థానాలను కైవసం చేసుకోవడమే ధ్యేయంగా ప్రలోభాలకు లొంగని వైఎస్సార్సీపీ అభ్యర్థులను తప్పుడు కేసులతో వేధించి దారికి తెచ్చుకుంటోందని,కూటమి నాయకుల అప్రజాస్వామిక విధానాలపై హైకోర్టును ఆశ్రయించడంతో తిరుపతి, తునిలో ఉప ఎన్నిక వాయిదా పడిందని వివరించారు.

ఎన్నికల సందర్భంగా జరుగుతున్న హింస, అరాచకాలపై ఎన్నికల కమిషన్‌కి ఆధారాలతో సహా ఫిర్యాదు చేస్తామని నరేంద్ర వెల్లడించారు. తప్పుడు హామీలిచ్చి అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం, హామీలు అమలు చేయలేక 8 నెలలకే చేతులెత్తేసిందని,



ప్రజలు సైతం కూటమి మోసాలను ఇప్పటికే గ్రహించి బయటకొచ్చి మాట్లాడుతున్నారని చెప్పారు. ఇంకొన్నాళ్లు ఆగితే కూటమి పార్టీల ఎమ్మెల్యేలు ప్రజల్లో తిరగలేని పరిస్థితి ఎదురుకావడం ఖాయమని స్పష్టం చేశారు.

## ఆలపాటి రాజేంద్రప్రసాద్ విజయం తథ్యం

● డాక్టర్ నూకసాని

**అమరావతి:** ఆలపాటి రాజేంద్రప్రసాద్ విజయం తథ్యం ఆంధ్రప్రదేశ్ పర్యాటక అభివృద్ధి సంస్థ చైర్మన్ డాక్టర్ నూకసాని

ముందుగా గుంటూరు తూర్పు నియోజకవర్గానికి గ్రాడ్యుయేట్స్ ఎమ్మెల్సీ ఎన్నికల పరిశీలకులుగా గుంటూరు తూర్పు నియోజకవర్గం శాసన సభ్యులు నజీర్ అహ్మద్ తో కార్యాలయంలో భేటీ అనంతరం ఆలపాటి రాజేంద్రప్రసాద్ కార్యాలయం నందు ఉపాధ్యాయ సంఘాల సమావేశంలో పాల్గొన్నారు.

ఉపాధ్యాయులు శ్రద్ధ పెడితే భారీ మెజారిటీతో ఆలపాటి రాజేంద్రప్రసాద్ గెలుపు ఖాయమని ఆంధ్రప్రదేశ్ పర్యాటకాభివ -ద్ధి సంస్థ(ఏపీటీడీసీ) ఛైర్మన్ డాక్టర్ నూకసాని బాలాజీ చెప్పారు. కృష్ణ గుంటూరు జిల్లాల గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో గుంటూరు తూర్పు నియోజకవర్గం ప్రచార బాధ్యతలను తెలుగుదేశం పార్టీ నూకసాని బాలాజీకి అప్పగించింది. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని మంగళవారం ఉపాధ్యాయ సంఘాలు, ఉపాధ్యాయులతో తెదేపా ఎమ్మెల్సీ అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్‌తో కలిసి సమావేశమయ్యారు.

తెలుగుదేశం పార్టీ అధినేత, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సరైన సమయంలో సరైన నిర్ణయం తీసుకుంటారనడానికి ఆలపాటి రాజేంద్ర ప్రసాద్‌ను ఎమ్మెల్సీ అభ్యర్థిగా ప్రకటించడమే నిదర్శనమన్నారు. తనకున్న సమాచారం ప్రకారం గుంటూరు, కృష్ణా జిల్లాల్లో ఆలపాటి రాజేంద్ర ప్రసాద్‌కు సానుకూల స్పందన ఉందన్నారు. ఇదే క్రమంలో ఉపాధ్యాయులు మరింత శ్రద్ధ పెడితే ఫలితాలు అద్భుతంగా ఉంటాయని చెప్పారు.

సమాజంలో ఉపాధ్యాయులకు ఉన్న విలువ ఎనలేనిదన్నారు. వీరు చెపితే అన్ని వర్గాల ప్రజలు గౌరవిస్తారని చెపుతూ తమ వద్ద విద్యను అభ్యసించిన విద్యార్థులు, ఇతరులను కూడా ఆలపాటికి మద్దతుగా ఓటేసేందుకు సమాయత్తం చేయాలన్నారు. గత ఐదేళ్లుగా జరిగిన విధ్వంసాన్ని చక్కదిద్దే చర్యలకు చంద్రబాబు నాయుడు నేతత్వంలోని ప్రభుత్వం చేస్తున్న కృషి అన్ని వర్గాల ఆదరణ పొందుతోందన్నారు. దీనిని దష్టిలో ఉంచుకొని ప్రతి ఒక్కరూ కష్టపడి తెదేపా అభ్యర్థిని గెలిపించాలన్నారు.



కొందరికి టీచర్, గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటేసేందుకు అవకాశం ఉంటుందని తెలిపారు. దీనిని దృష్టిలో ఉంచుకొని టీచర్లు సహచరులతో ఓటేయించడంతో పాటు వారి సాయంతో ఇతరులను కూడా ఓటేసేలా ప్రోత్సహించాలని చెప్పారు. ఏదేమైనప్పటికీ ఆలపాటి రాజేంద్ర ప్రసాద్‌ను అద్భుత మెజారిటీతో గెలిపించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని ఈ సందర్భంగా డాక్టర్ నూకసాని బాలాజీ చెప్పారు.

ఈ కార్యక్రమంలో గుంటూరు కృష్ణా జిల్లాల గ్రాడ్యుయేట్స్ ఎమ్మెల్సీ అభ్యర్థి మాజీ మంత్రివర్యులు ఆలపాటి రాజేంద్రప్రసాద్ , రాష్ట్ర కల్చరల్ చైర్మన్ పోడపాటి తేజస్విని , రైల్వే బోర్డ్ అడ్వైజర్ కమిటీ మెంబర్ అంగిరేకుల వరప్రసాద్ యాదవ్ మరియు టీచర్ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## ప్రతి పంటకూ, ప్రతి ఎకరాకూ బీమా వర్తింపజేయాలి

● లోక్ సభలో గళం విప్పిన ఎంపీ శ్రీకృష్ణ దేవరాయలు


**న్యూఢిల్లీ:** రైతుల పంట బీమాను త్వరితగతిన అందజేయడానికి బీమా కంపెనీల సంఖ్యను పెంచాలని, బీమా పరిధిలోకి మరిన్ని పంటలను చేర్చాలని మంగళవారం లోక్ సభలో ప్రశ్నోత్తరాల



సమయంలో కేంద్ర వ్యవసాయశాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ ను టిడిపి ఫ్లోర్ లీడర్, నరసరావుపేట ఎంపీ లావు శ్రీకృష్ణ దేవరాయలు కోరారు. రైతు పండించే ప్రతి పంటకూ, ప్రతి ఎకరాకూ బీమా వర్తింపజేయాలని కూడా ఆయన కోరారు. రైతులు, వ్యవసాయం... దేశ ప్రగతికి వెన్నుముఖ... ప్రపంచానికే భారతదేశం ఆహార భాండాగారం కావాలని బడ్జెట్ లో కేంద్ర ఆర్థికశాఖ మంత్రి నిర్మలా సీతారామన్ కూడా కోరారు. అయితే రైతులు పండిస్తున్న సుమారు 200 పంటలకు గాను, కేవలం సుమారు 60 పంటలకే బీమాను వర్తింపజేస్తున్నారు. ఇన్సూరెన్స్ కంపెనీలు కూడా పబ్లిక్ రంగంలో 5, ప్రైవేట్ రంగంలో 15 మాత్రమే ఉన్నాయని అన్నారు. బీమా కంపెనీల సంఖ్యను పెంచడమే కాకుండా అత్యధిక పంటలకు బీమాను వర్తింపజేయాలని, ఫసల్ బీమా పథకాన్ని బ్లాక్ లెవల్ నుంచి గ్రామస్థాయికి విస్తరింపజేసినట్లే రైతు పండించే ప్రతి ఎకరాకూ, ప్రతి పంటకూ బీమా వర్తింపజేసే విధంగా నిర్ణయాలను తీసుకోవాలని ఎంపీ కోరారు.

అందుకు కేంద్ర వ్యవసాయశాఖ మంత్రి శివరాజ్ సింగ్ సమాధానమిస్తూ ఫసల్ బీమా యోజనలో టెక్నాలజీ ఉపయోగిస్తున్నాం.... రిమోట్ సెన్సింగ్ డేటా ద్వారా పంటనష్టాన్ని అంచనా వేస్తున్నాం... తద్వారా బీమా కంపెనీలు బీమా చెల్లింపులు చేయడం సులభతరం చేశాం... మరిన్ని పంటలను ఫసల్ బీమా పరిధిలోకి తెస్తున్నాం. అలాగే బీమా కంపెనీలు కూడా 20కి చేరాయి. ఇంకా పెరుగుతాయి.... ఫసల్ బీమా యోజనను మరింత మెరుగుపరిచే విషయంలో కేంద్రం ఎప్పుడూ సిద్ధంగా ఉంటుంది అని సభకు వివరించారు.

## స్వామివారి ఆశీస్సులతో ప్రజలు సంతోషంగా ఉండాలి



● మంత్రి కొలుసు పార్థసారథి

**ఆగిరపల్లి, మహానాడు:** ఆగిరపల్లి గ్రామంలో వేంచి ఉన్న శ్రీ శ్రీ శ్రీ శోభనాచల వ్యాఘ్ర లక్ష్మీ నరసింహస్వామి వారి సన్నిధిలో రథ సప్తమి వేడుకలు మంగళవారం అంగరంగ వైభవంగా జరిగాయి. ముఖ్య అతిథిగా పాల్గొన్న మంత్రి కొలుసు పార్థసారథి స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ స్వామివారి ఆశీస్సులతో గ్రామ ప్రజలంతా అష్టైశ్వర్యాలతో ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో జీవించాలని స్వామి వారికి ప్రార్థించానన్నారు. వచ్చే ఏడాది స్వామి సన్నిధి మరింత అభివృద్ధి చేస్తామన్నారు. త్వరలో రూ. 2 కోట్లతో నిర్మించే ఘాట్ రోడ్డు ప్రారంభిస్తామని, స్వామి వారి సన్నిధిని సకల సౌకర్యాలతో అభివృద్ధి చేస్తామన్నారు.





## సమగ్ర కులగణన నివేదికకు క్యాబినెట్ ఆమోదం

**హైదరాబాద్:** సమగ్ర కులగణన, ఎస్సీ వర్గీకరణ నివేదికలకు తెలంగాణ మంత్రివర్గం ఆమోదం తెలిపింది. సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన అసెంబ్లీ హాల్లో సుమారు 2 గంటలపాటు క్యాబినెట్ భేటీ కొనసాగింది. ఈ నివేదికలను మధ్యాహ్నం 2 గంటలకు అసెంబ్లీలో ప్రవేశపెట్టి ఆమోదం తెలపనున్నారు.

కేబినెట్ భేటీలో సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ "దేశంలో మొదటిసారి కులగణన చేసి చరిత్ర సృష్టించాం. పకడ్బందీగా సర్వేచేసి సమాచారం సేకరించాం. కులగణన, ఎస్సీ వర్గీకరణకు రోడ్ మ్యాప్ తెలంగాణ నుంచి ఇస్తున్నాం. కులగణన విషయంలో ప్రధానిపైనా ఒత్తిడి పెరుగుతుంది. ఎస్సీ వర్గీకరణపై సుప్రీంకోర్టు తీర్పుతో పాటు మంత్రివర్గ ఉప సంఘం, ఏకసభ్య కమిషన్ సిఫార్సుల ప్రకారం ముందుకెళ్తాం. ప్రతిపక్ష నేత సభకు రావాలి కదా! ప్రధాన ప్రతిపక్షానికి బాధ్యత, చిత్తశుద్ధి లేదు" అని వ్యాఖ్యానించారు.

**కాంగ్రెస్ పార్టీ MLC తీన్మార్ మల్లన్నపై సోషల్ మీడియాలో రెడ్డి యూనిటీ పేరిట పోస్టులు..చనిపోయినట్టు ఫోటో పెట్టి, Q న్యూస్‌ని Unsubscribe చేసుకోవలంటూ ,కేసులు పెట్టాలంటూ పోస్టులు**




## వైస్ చైర్మన్ ఎన్నిక మళ్ళీ వాయిదా!

**పిడుగురాళ్ల, మహానాడు:** స్థానిక మున్సిపల్ వైస్ చైర్మన్ ఎన్నిక మళ్ళీ వాయిదా పడింది. పిడుగురాళ్ల మున్సిపాలిటీ వైస్ చైర్మన్ ఎన్నిక సోమవారం జరగాల్సి ఉండగా గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల సంబంధించిన సభ్యులు ఫామ్ ఎను ఫామ్ బిను సకాలంలో అందజేయలేదు. దీంతో మంగళవారానికి వాయిదా వేశారు. ఉదయం 11 గంటల నుండి 12 గంటల సమయం వరకు వేచి చూశాం.. ఐదుగురు కౌన్సిలర్లు మాత్రమే హాజరయ్యారు. కోరం కావాలంటే యాభై శాతం మంది సభ్యులు హాజరు కావాలని ఆర్డీవో మురళి తెలిపారు. రెండోసారి కూడా కోరం లేకపోవడంతో స్టేట్ ఎలక్షన్ కమిటీ దృష్టికి తీసుకెళ్తాం... రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు తదుపరి ఎన్నికల డేట్ ను ఎనౌన్స్ చేస్తామని ఆయన చెప్పారు.

## మౌలిక వసతులు కల్పించండి

● అధికారులకు కమిషనర్ ఆదేశం

**గుంటూరు, మహానాడు:** నగర శివారు ప్రాంతాల్లో మౌలిక వసతుల కల్పనపట్ల అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని, సచివాలయ కార్యదర్శులు ప్రజల నుండి అందే ఫిర్యాదులు, అర్జీల పట్ల భాధ్యతగా



వ్యవహరించాలని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు ఆదేశించారు. మంగళవారం కమిషనర్ నల్లపాడు శ్రీనివాస కాలనీ నివాసితులు మౌలిక వసతులు కోరుతూ అందించిన అర్జీ మేరకు ఆ కాలనీ, నల్లపాడు చెరువు, ఏటుకూరు రోడ్ కంపోస్ట్ యార్డ్, బ్రాడీపేట మస్టర్ పాయింట్ తనిఖీ చేసి తీసుకోవాల్సిన చర్యలపై ఇంజినీరింగ్, పట్టణ ప్రణాళిక, ప్రజారోగ్య అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.

## ఆలపాటి రాజేంద్రప్రసాద్‌కు భారీ మెజార్టీ ఇద్దాం

● ఎమ్మెల్యే ఆనందబాబు

**కొల్లూరు, మహానాడు:** స్థానిక ఎంప్లాయిస్ రిక్రియేషన్ క్లబ్ లో కృష్ణా, గుంటూరు జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల అవగాహనా సదస్సు, ఎలక్షన్ క్యాంపైన్ పై భట్టిప్రోలు, కొల్లూరు మండలాల నాయకులతో మంగళవారం సమావేశం జరిగింది. ముఖ్య అతిథిగా మాజీ మంత్రి,



వేమూరు శాసన సభ్యులుడు నక్కా ఆనందబాబు పాల్గొని, మాట్లాడారు. కూటమి అభ్యర్థిగా అధిష్ఠానం ఆలపాటి రాజేంద్రప్రసాద్‌ని ప్రకటించిందని తెలిపారు. ఈ ఏడోతేదీన గుంటూరులో రాజా నామినేషన్ వేస్తారు. వేమూరు నియోజకవర్గం నుండి అధిక సంఖ్యలో హాజరుకావాలని పిలుపునిచ్చారు. అలాగే, భారీ మెజార్టీతో ఆలపాటిని గెలిపించుకుందామన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల వేమూరు నియోజకవర్గం పరిశీలకుడు, ఏపీ మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ మౌలానా షేక్ ముస్తక్ అహ్మద్, భట్టిప్రోలు, కొల్లూరు మండలాల కూటమి నాయకులు, కార్యకర్తలు, గ్రాడ్యుయేట్‌లు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

జనం గుండె చప్పుడు
# మహానాడు
07
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ || బుధవారం 05, ఫిబ్రవరి 2025 ||



ఎస్సీ ఉపకులాల వర్గీకరణపై అసెంబ్లీలో ప్రకటన చేసిన సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపిన మంత్రి దామోదర రాజనర్సింహ, ఎస్సీ సామాజికవర్గానికి చెందిన ఎమ్మెల్యేలు.



## సూర్య భగవానుని దీవెనలతో ప్రజలందరూ క్షేమంగా ఉండాలి

● ఎమ్మెల్యే వెనిగండ్ల రాము

**గుడివాడ, మహానాడు:** రథసప్తమి పర్వదినాన్ని పురస్కరించుకొని ప్రజల కల్యాణ సౌభాగ్యాల కోసం, రాష్ట్రం సస్యశ్యామలంగా ఉండడం కోసం మహా చండీ హెూమ పూజలు నిర్వహించడం సంతోషకరమని....శ్రీ సూర్య భగవానుని దీవెనలతో ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము ఆకాంక్షించారు. గుడివాడలోని బంటుమిల్లి రోడ్డులోని శ్రీ భీమేశ్వర స్వామి వారి దేవస్థానంలో మంగళవారం రథసప్తమి పర్వదిన వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి. వేడుకల్లో ఎమ్మెల్యే వెనిగండ్ల రాము, ఏపీ వేర్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ రావి వెంకటేశ్వరరావు పాల్గొని స్వామివారికి విశేష పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో గుడివాడ జనసేన ఇన్చార్జి బూరగడ్డ శ్రీకాంత్, బిజెపి కన్వీనర్ దావులూరి సురేంద్రబాబు, ఎన్టీఆర్ స్టేడియం కమిటీ వైస్ చైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు, పేద పండితులు భైరవభట్ల విజయకుమార్,రాజేశ్వర శాస్త్రి, తాసిల్దార్ రామకోటేశ్వరరావు, దేవస్థానం ఈవో కందుల గోపాలరావు, సీనియర్ టిడిపి నాయకులు పిన్నమనేని బాబ్జి, డాక్టర్ గోర్జి సత్యనారాయణ,లింగం ప్రసాద్, గుడివాడ పట్టణం టిడిపి అధ్యక్షులు దింట్యాల రాంబాబు, రూరల్ మండల అధ్యక్షుడు వాసే మురళి, జనసేన పార్టీ అధ్యక్షుడు మజ్జి శ్రీనివాస్, ఏపీ ఆర్యవైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ గోకవరపు సునీల్, కళింగ కార్పొరేషన్ డైరెక్టర్ మజ్జాడి నాగరాజు, శ్రీ విఘ్నేశ్వర స్వామి వారి దేవస్థాన కమిటీ చైర్మన్ సాయన రాజేష్, పెద్ద సంఖ్యలో భక్తులు, గుడివాడ పట్టణ పురోహిత సంఘ పెద్దలు, వేద పండితులు, పలువురు కూటమి పార్టీల నాయకులు పాల్గొన్నారు.

## వైసీపీ హయాంలో దోచుకున్నవాడిదే సొమ్ము!

● గౌడ కార్పొరేషన్ చైర్మన్ వీరంకి గురుమూర్తి విమర్శ

**మంగళగిరి, మహానాడు:** కూటమి ప్రభుత్వం కల్లుగీత కార్మికులకు రాష్ట్రంలో 330 మద్యం షాపులు ఇచ్చి వారిని ఆర్థికంగా బలో పేతం చేస్తుంటే... వైసీపీ హైకోర్టులో దాదాపు 35 రిట్ పిటిషన్లు వేసి అడ్డుకోవాలని చూడడం దుర్మార్గమని గౌడ కార్పొరేషన్ ఛైర్మన్ వీరంకి గురుమూర్తి విమర్శించారు. ఈ మేరకు ఆయన మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో మంగళ వారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో గురుమూర్తి మాట్లాడారు. 330 దుకాణాలు కల్లుగీత కార్మికులకు ఇచ్చి వారిని ఆర్థికంగా బలోపేతం చేయాలనేదే ప్రభుత్వ ఉద్దేశం. రాను రాను గీత వృత్తి ఛిన్నాభిన్నమైపోతోందని గ్రహించి ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. కల్లుగీత వృత్తి చేసుకునేవారు వైసీపీ హయాంలో ఇబ్బందులపాలయ్యారని ఆరోపించారు.



ఎన్నికలకు ముందు ఎన్డీయే కూటమి ఇచ్చిన హామీ మేరకు 330 మద్యం షాపుల ఫీజులో కూడా 50 శాతం రాయితీ ఇచ్చింది. దీంతో బీసీ కులాలు ఆనందపడ్డాయి. జగన్ ప్రతిపక్ష నాయకుడిగా కూడా పనికిరాడు అని ప్రజలే తీర్పు ఇచ్చారు. అయినా ఇంకా రాజకీయం చేయాలనుకుంటున్నాడు. 330 మద్యం షాపులు కల్లుగీత కార్మికులకు ఇవ్వడం మింగుడుపడని వైసీపీ... హైకోర్టులో దాదాపు 35 రిట్ పిటిషన్లు వేసింది. కల్లుగీత కార్మికుల రిజర్వేషన్లు అడ్డుకోవాలని చూడడం దుర్మార్గం, దారుణమని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.



మంత్రి నారా లోకేశ్‌ని కలిసిన పరిటాల శ్రీరామ్



శాసనమండలిలో బీఆర్ఎస్ పార్టీ విప్‌గా మాజీ మంత్రి, ఎమ్మెల్సీ సత్యవతి రాథోడ్‌ను, శాసనసభలో బీఆర్ఎస్ పార్టీ విప్‌గా ఎమ్మెల్యే కేపీ వివేకానంద గౌడ్‌ను నియమించిన బీఆర్ఎస్ అధినేత కేసీఆర్

## పరిశ్రమలు, భూ యజమానుల్ని బెదిరిస్తే కఠిన చర్యలు

● చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు హెచ్చరిక

**వినుకొండ, మహానాడు:** పరిశ్రమలు, భూ యజమానుల్ని బెదిరించే రోజులు కూటమి ప్రభుత్వం వచ్చాక చెల్లిపోయాయని చీఫ్‌విప్, వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు అన్నారు. కియా పరిశ్రమలాంటి వాటికి వెళ్లి తమకు లంచాలు ఇవ్వమని అడిగితే వైసీపీ పాలనలో నడుస్తుందేమో గానీ కూటమి పాలనలో నడవదని సీఎం చంద్రబాబు చాలా స్పష్టంగా చెప్పారన్నారు. భవిష్యత్‌లో వినుకొండ మహా నగరంగా అభివృద్ధి చెందుతుందని.. ఇక్కడ స్థిరాస్తి రంగానికి పూర్తి సహకారం ఉంటుందని భరోసా ఇచ్చారు. అయితే రియల్టర్లు మాత్రం డీటీసీపీ, మున్సిపల్ అనుమతి పొందిన లేఅవుట్ల ప్లాట్లనే విక్రయించాలని స్పష్టం చేశారు.



స్థిరాస్తి వ్యాపారులు, బిల్డర్ల సమస్యల పరిష్కారానికి తప్పని సరిగా కృషి చేస్తానని తెలిపారు. మంగళవారం వినుకొండలోని తన కార్యాలయంలో పట్టణానికి చెందిన స్థిరాస్తి వ్యాపారులు, భవన నిర్మాణ రంగ ప్రతినిధులతో చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు సమావేశం నిర్వహించారు. వారి సమస్యలను అడిగి తెలుసు కున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వెంచర్లకు అవసరమైన లింక్‌రోడ్లు ఏమైనా ఇబ్బంది ఉంటే పరిష్కరిస్తామని చెప్పారు. లేఅవుట్ల అనుమతులకు అధికారులు లంచాలు అడిగితే చర్యలు హెచ్చరించారు. వివాదాలు లేని భూములు మాత్రమే కొని లేఅవుట్లు వేయాలని స్థిరాస్తి వ్యాపారులకు, నాణ్యమైన నిర్మాణాలు చేపట్టాలని బిల్డర్లకు సూచించారు.

10–20 ఏళ్ల నుంచి వినుకొండ శరవేగంగా అభివృద్ధి చెందు తుందని, ఇక్కడ స్థిరాస్తి రంగం పెరిగేదే కానీ తగ్గేది కాదన్నారు. రిజిస్ట్రేషన్ విలువ ఎక్కువ ఉంటే లిఖితపూర్వకంగా ఇవ్వాలని, కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి ప్రభుత్వానికి సిఫార్సు చేయమని చెబుతానన్నారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాల దగ్గర రహదారి కావాలని కోరారని, రోడ్డు వేయడానికి అక్కడ ప్రభుత్వ భూమి ఉందా, కళాశాలకు ఇబ్బంది లేకుండా ఎలా చేయొచ్చో పరిశీలిస్తామ న్నారు. ల్యాండ్ కన్వర్షన్ త్వరితగతిన చేసేవిధంగా తహశీల్దార్, రెవెన్యూ అధికారులతో సమీక్ష నిర్వహిస్తానన్నారు. ఆర్డీవోతో కూడా మాట్లాడినట్లు చెప్పారు. వినుకొండలో దందాలకు కాలం చెల్లుబాటు అయిపోయిందన్నారు. వివాదాల్లో ఉన్న భూములను కొనుగోలు చేసి అనవసరంగా సమస్యల్లో ఇరుక్కోవద్దని సూచించారు.

## దీన్ దయాళ్ అంత్యోదయ యోజన కింద ఏపీకి ఎంత కేటాయించారు?



● లోక్‌సభలో ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి ప్రశ్న

**న్యూఢిల్లీ:** కేంద్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన దీనదయాళ్ అంత్యోదయ యోజన–జాతీయ గ్రామీణ జీవనోపాధి మిషన్ కింద ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ఎంత నిధులు కేటాయించారని నెల్లూరు పార్లమెంట్ సభ్యుడు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి లోక్‌సభలో ప్రశ్నించారు. మంగళవారం ఈ మేరకు పలు అంశాలపై ఆయన మాట్లాడారు. ఈ మిషన్ 2023–24 నాటికి పది కోట్ల మంది మహిళలకు చేరువ కావాలని ప్రభుత్వం నిర్ణయించింది వాస్తవమా అని అడిగారు. నెల్లూరు జిల్లాలో మిషన్ అమలు అయిన బ్లాకుల వివరాలు, కేటాయింపులు ఎన్ని అని అడిగారు.

ఎంపీ వేమిరెడ్డి ప్రశ్నలకు కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ లిఖితపూర్వకంగా సమాధానం ఇచ్చింది. 2023–24 నాటికి దీనదయాళ్ అంత్యోదయ యోజన–నేషనల్ రూరల్ లైవ్లీహుడ్ మిషన్ కింద 10 కోట్ల గ్రామీణ కుటుంబాలను ఎస్‌హెచ్‌జీలుగా మార్చాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందన్నారు. మార్చి 2024లోనే ఈ లక్ష్యాన్ని సాధించామన్నారు. నెల్లూరు జిల్లాలో 37 రూరల్ బ్లాక్లు ఉన్నాయని, ఈ అన్ని బ్లాకుల్లో మిషన్ అమలవుతోందన్నారు.

ఆంధ్రప్రదేశ్ కు గత మూడు ఆర్థిక సంవత్సరాల్లో రూ.756 కోట్లు కేంద్ర కేటాయించిందని, అయితే ట్రెజరీ నుండి నిధులు రావడంలో జాప్యం, రాష్ట్రం ప్రతిపాదనలు సమర్పించకపోవడంలో ఆలస్యం వల్ల ఇప్పటివరకు కేవలం రూ. 377 కోట్లు మాత్రమే విడుదలయ్యాయని వివరించారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ఈ పథకం కింద కేంద్ర వాటా రూ.307.69 కోట్లు కాగా, ఇప్పటివరకు రూ.76.92 కోట్లు విడుదలయ్యాయని చెప్పారు.

## భాగ్యనగరానికి బుల్లెట్ రైలు!

● హైదరాబాద్-ముంబై మధ్య హైస్పీడ్ రైల్ కారిడార్

**హైదరాబాద్, మహానాడు:** దేశంలోని ప్రధాన నగరాలను బుల్లెట్ రైలుతో అనుసంధానించే భారీ ప్రాజెక్టులో మరో కీలక అడుగు పడింది. హైదరాబాద్–ముంబై మధ్య 709 కిలోమీటర్ల మేర హైస్పీడ్ కారిడార్ నిర్మించాలని రైల్వే నిర్ణయించింది. ఈ కారిడార్‌ను బెంగళూరు వరకు విస్తరించాలని భావిస్తోంది. దీంతోపాటు మైసూరు–చెన్నై మధ్య నిర్మించ తలపెట్టిన హైస్పీడ్ రైలు కారిడార్‌ను కూడా హైదరాబాద్ వరకు విస్తరించాలని యోచిస్తోంది.



అదే జరిగితే హైదరాబాద్ నుంచి ముంబై, చెన్నై, బెంగళూరుకు మధ్య ప్రయాణ దూరం గంటల్లోకి తగ్గిపోతుంది.

ప్రస్తుతం ముంబై–అహ్మదాబాద్ మధ్య జపాన్ సంస్థ సాంకేతికత, ఆర్థిక సాయంతో హైస్పీడ్ కారిడార్ నిర్మిస్తున్నారు. ఈ మార్గంలో జపాన్ తయారీ బుల్లెట్ రైలు నడవనుంది. ఆ తర్వాత దశలో మరిన్ని హైస్పీడ్ కారిడార్లు నిర్మించనున్నారు. వాటిలో పైన పేర్కొన్న హైదరాబాద్–ముంబై, హైదరాబాద్–బెంగళూరు, హైదరాబాద్–చెన్నై మార్గాలు కూడా ఉన్నాయి. వీటిలో హైదరాబాద్–చెన్నై, హైదరాబాద్–బెంగళూరు కారిడార్లను ఎలివేటెడ్, భూగర్భ మార్గాల్లో నిర్మిస్తారు.

హైదరాబాద్–బెంగళూరు మధ్య దూరం 618 కిలోమీటర్లు. సాధారణ సూపర్ ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్‌లలో హైదరాబాద్ నుంచి బెంగళూరు వెళ్లేందుకు 11 గంటలు, వందేభారత్‌లో ఎనిమిదిన్నర గంటల సమయం పడుతోంది. అదే బుల్లెట్ రైలు అందుబాటులోకి వస్తే కేవలం 2 గంటల్లోనే బెంగళూరు చేరుకునే వెసులుబాటు లభిస్తుంది. అలాగే, హైదరాబాద్–చెన్నై మధ్య దూరం 757 కిలోమీటర్లు కాగా, సాధారణ ఎక్స్‌ప్రెస్ రైళ్లలో అయితే 15 గంటల సమయం పడుతుంది. బుల్లెట్ రైలు అందుబాటులోకి వస్తే ఈ సమయం రెండున్నర గంటలకు తగ్గపోతుంది. అయితే, ఈ ప్రాజెక్టులు పూర్తయ్యేందుకు 10 నుంచి 13 ఏళ్ళు పడుతుందని రైల్వే అధికారులు అంచనా వేస్తున్నారు.

## ఆలపాటి విజయానికి కృషి చేయాలి

- శాసన సభ్యుడు ప్రత్తిపాటి పుల్లారావు



**విజయవాడ, మహానాడు:** మాజీ మంత్రిఆలపాటి రాజేంద్ర ప్రసాద్‌కు ఈ నెల 27న జరిగే ఎన్నికలో మొదటిప్రాధాన్యత ఓటు వేసి, ఆయన్ని భారీ మెజారిటీతో గెలిపించాలని మాజీ మంత్రి, శాసన సభ్యుడు ప్రత్తిపాటి పుల్లారావు పిలుపునిచ్చారు. మంగళవారం పట్టణంలో జరిగిన నియోజకవర్గ పట్టభద్రుల ఆత్మీయ సమావేశంలో కూటమి అభ్యర్థి ఆలపాటి రాజేంద్ర ప్రసాద్, ఎమ్మెల్సీ ఎన్నికల పరిశీలకులు, చైర్మన్ దినేష్ రెడ్డి తో కలిసి మాజీ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమిపార్టీల నాయకులతో సమన్వయం చేసు కుంటూ, చిలకలూరి పేట నియోజక వర్గ అభివృద్ధే తొలిప్రాధాన్యతగా ముందుకు వెళ్తున్నట్లు పుల్లారావు తెలిపారు. శివరాత్రి మరుసటి రోజు జరిగే ఎమ్మెల్సీ ఎన్నికలో మన నియోజకవర్గంలోనే అత్యధిక ఓట్లు ఆలపాటికి పోలయ్యేలా బూత్, క్లస్టర్ ఇన్ ఛార్జ్ లు బాధ్యతతో పనిచేయాలి. 30 మంది ఓటర్లకు ఒకరిని నియమించామని, వారంతా ఇంచార్జ్‌లతో సమన్వయం చేసుకోవాలన్నారు. అభ్యర్థి రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ప్రతిఒక్క ఓటు అవసరమని పార్టీ నాయకులు, కార్యకర్తలు గెలుపునకు కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో జనసేన ఇంచార్జి తోట రాజా రమేష్, బీజేపీ ఇంచార్జి జయరామి రెడ్డి, మూడు పార్టీల రాష్ట్ర, జిల్లా నాయకులు, ఇన్‌ఛార్జీలు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

## పేరాబత్తుల రాజశేఖర్‌కు మద్దతుగా ఇంటింటా ప్రచారం

**కాకినాడ, మహానాడు:** ఉభయ గోదావరి జిల్లాల పట్టభద్రుల నియోజకవర్గ కూటమి ఎమ్మెల్సీ అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖర్ కు మద్దతుగా కాకినాడ రూరల్ నియోజకవర్గం పార్టీ కో ఆర్డినేటర్ పిల్లి సత్తిబాబు ఆధ్వ ర్యంలో టీడీపీ నాయకులు మంగళవారం విస్తృతంగా డోర్ టు డోర్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ముఖ్య అతిథులుగా రాష్ట్ర శెట్టిబలిజ కార్పొరేషన్ చైర్మన్, కాకినాడ రూరల్ నియోజకవర్గం పార్టీ పరిశీలకులు కుడిపూడి సత్తిబాబు, ఎన్నికల పరిశీలకులుగా వచ్చిన విశాఖపట్నం సౌత్ పార్టీ ఇంచార్జ్, ఎన్టీఆర్ వైద్య సేవ కార్పొరేషన్ చైర్మన్ సీతారామ సుధాకర్ పాల్గొన్నారు. నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే పిల్లి అనంతలక్ష్మి, తొమ్మిదవ క్లస్టర్ గ్రంధి వెంకటేశ్వరరావులతో కలిసి కూటమి ఎమ్మెల్సీ అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖర్ తరపున ప్రచారం నిర్వహించారు.



## జగన్ పాలనతో ప్రజాధనం దుర్వినియోగం

- ఎమ్మెల్యే తెనాలి శ్రావణ్ కుమార్ మండిపాటు

**గుంటూరు, మహానాడు:** కేంద్ర ప్రభుత్వం రైల్వే బడ్జెట్లో 9వేల నాలుగు వందల కోట్ల నిధులలో అమరావతి రాజధాని ప్రాంతంలో కొత్త రైల్వే స్టేషన్ స్థల సేకరణ కోసం 2000 కోట్లను విడుదల చేయడం సంతోషకరం. కూటమి ప్రభుత్వం



అధికారంలోకి రాగానే అమరావతి రాజధాని నుంచి పోలవరం ప్రాజెక్టు వరకు పరుగుల అభివృద్ధి కార్యక్రమాలు జరగడం విశేషమని తాడికొండ ఎమ్మెల్యే తెనాలి శ్రావణ్ కుమార్ అన్నారు.

ఈ మేరకు ఆయన మంగళవారం ఇక్కడ ఏర్పాటు చేసిన విలేఖర్ల సమావేశంలో మాట్లాడారు. గత వైసీపీ అధినేత మూడు రాజధానులు పేరుతో ఎన్నో అసత్య ప్రచారాలుచేసి అయిదేళ్ళు అమరావతిని నిర్వీర్యం చేశారు. అమరావతి భూములలో పెరిగిన పిచ్చి మొక్కలు పీకటానికి, ఐ కానిక్ టవర్ నిర్మాణంలో నిలిచిన నీరు తోడటానికి 36వేల కోట్ల రూపాయల వృధా ఖర్చు మిగిల్చిన ఘనుడు జగన్మోహన్ రెడ్డి అని మండిపడ్డారు.

జనం గుండె చప్పుడు

# మహానాడు


www.mahanaadu.com



డిజిటల్ న్యూస్ పేపర్ || బుధవారం 05, ఫిబ్రవరి 2025 ||

## వీరమల్లుతో పాన్ ఇండియా విజయం :ఎ.ఎం. రత్నం

పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ కథానాయకుడిగా తాను నిర్మిస్తున్న భారీ చిత్రం 'హరి హర వీరమల్లు' ఘన విజయం సాధిస్తుందని ప్రముఖ నిర్మాత ఎ.ఎం. రత్నం నమ్మకం వ్యక్తం చేశారు. ఫిబ్రవరి 4న తన పుట్టినరోజు సందర్భంగా ప్రకటన విడుదల చేసిన ఎ.ఎం. రత్నం, 'హరి హర వీరమల్లు'తో పవన్ కళ్యాణ్ అభిమానులతో పాటు ప్రేక్షకుల హృదయాల్లో చిర స్థాయిగా నిలిచిపోయే చిత్రాన్ని అందిస్తామని హామీ ఇచ్చారు. ఎ.ఎం.రత్నం సమాజంలో సానుకూలతను వ్యాప్తి చేయడమే లక్ష్యంగా పెట్టుకున్నారు. తన చుట్టూ ఉన్న ప్రతి ఒక్కరితో పాటు మన దేశం, సమాజం మెరుగ్గా ఉండాలని కోరుకుంటారు. గొప్ప అయ్యప్ప భక్తుడైన ఎ.ఎం.రత్నం, 42 సంవత్సరాలుగా స్వామి మాలను ధరిస్తూ శబరిమల యాత్రను కొనసాగిస్తున్నారు. తన వినయం, దాతృత్వం, నిబద్ధత, అంకితభావానికి పేరుగాంచిన ఈ అగ్ర నిర్మాత, భారతీయ సినిమా యొక్క సాంకేతిక విలువలు, ప్రమాణాలను మెరుగుపరచాలని మరియు చిత్ర పరిశ్రమను మెరుగుపరచాలని ఎల్లప్పుడూ కోరుకుంటారు. ఎ.ఎం.రత్నం ప్రస్తుతం జాతీయ సమగ్రత గురించి మాట్లాడే భారీ బడ్జెట్ పీరియడ్ డ్రామా, హరి హర వీర మల్లును నిర్మిస్తున్నారు. పవన్ నటిస్తున్న మొదటి పాన్ ఇండియా సినిమా ఇదే కావడం విశేషం. ఎ.ఎం.రత్నం అత్యంత ప్రతిష్టాత్మకంగా భారీ బడ్జెట్‌తో ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. పవన్ కళ్యాణ్ చారిత్రాత్మక యోధుడిగా నటిస్తోన్న ఈ ఎపిక్ యాక్షన్ డ్రామా, పాన్ ఇండియా స్థాయిలో విడుదలై ఘన విజయం సాధిస్తుందని ఎ.ఎం.రత్నం నమ్మకం వ్యక్తం చేశారు.



## 'తండేల్' సాంగ్స్‌కి వచ్చిన అద్భుతమైన రెస్పాన్స్ చాలా ఆనందాన్ని ఇచ్చింది : దేవిశ్రీ ప్రసాద్

యువ సామ్రాట్ అక్కినేని నాగచైతన్య, సాయి పల్లవి హైలీ యాంటిసిపేటెడ్ మూవీ 'తండేల్'. చందూ మొండేటి దర్శకత్వంలో మెగా ప్రొడ్యూసర్ అల్లు అరవింద్ సమర్పణలో గీతాఆర్ట్స్ బ్యానర్‌పై ఫ్యాషనేట్ ప్రొడ్యూసర్ బన్నీవాసు నిర్మించిన ఈ చిత్రం ఫిబ్రవరి 7న ప్రపంచ వ్యాప్తంగా భారీగా విడుదల కానుంది. ఇప్పటికే రిలీజైన ప్రమోషన్స్ కంటెంట్ హ్యూజ్ బజ్ ని క్రియేట్ చేసింది. రాక్ స్టార్ దేవిశ్రీ ప్రసాద్ అందించిన పాటలు చార్ట్ బస్టర్ హిట్స్ గా టాప్ ట్రెండింగ్ లో వున్నాయి. ఈ సందర్భంగా దేవిశ్రీ ప్రసాద్ విలేకరుల సమావేశంలో 'తండేల్' విశేషాలు పంచుకున్నారు.

**'తండేల్' పాటలన్నీ చాలా పెద్ద హిట్స్ అయ్యాయి.. పాటలకి వస్తున్న రెస్పాన్స్ చూస్తే ఎలా అనిపిస్తోంది?**

చాలా హ్యాపీ అండి. చాలా రోజుల తర్వాత వస్తున్న లవ్ స్టోరీ. బుజ్జితల్లి రిలీజైన వెంటనే ట్రెమండస్ రెస్పాన్స్ వచ్చింది. సుకుమార్ గారు పాట విని నీ ఆల్ టైం టాప్ ఫైవ్ లో ఉంటుదని చెప్పారు. అలాగే శివుని పాట, హైలెస్సో పాటలు గొప్పగా జనాల్లోకి వెళ్ళాయి. ఆడియన్స్ సాంగ్స్ ని చాలా ఎంజాయ్ చేస్తున్నారు.

**లవ్ స్టోరీ అనగానే మీపేరే వినిపిస్తుంటుంది? ఎలా అనిపిస్తుంది?**

బిగినింగ్ లో చేసిన నువ్వు వస్తావంటే నేనొద్దంటానా?, వర్షం, ఆర్య, 100% లవ్ లాంటి లవ్ స్టోరీస్ తో పాటు శంకర్ దాదా, మాస్ లాంటి కమర్షియల్ సినిమాలుకు కూడా అంతే అద్భుతమైన రెస్పాన్స్ ఆడియన్స్ నుంచి వచ్చింది. ఎలాంటి సినిమా అయినా చేయగలననే పేరు రావడం, అందులో లవ్ స్టోరిస్ కి నేనైతే బావుంటనని అందరూ భావించడం గాడ్ బ్లెస్సింగ్ గా భావిస్తాను. ప్రేమ కథలు ఎవర్ గ్రీన్. అందరూ రిలేట్ చేసుకునేలా వుంటాయి. ప్రేమ పాటలు ఎక్కువ కాలం నిలబడతాయి.

బన్నీకి ఇప్పటికీ ఓ కోరిక వుంది. ఆరుకి ఆరు లవ్ సాంగ్స్ వుండే లవ్ స్టోరీ చేయాలని. మొన్న ఓ పేపర్ మీద గుర్తుపెట్టుకో మనం అలాంటి సినిమా చేద్దామని రాసిచ్చారు. (నవ్వుతూ) 'తండేల్' మ్యూజిక్ కి దేవికి ఫిక్స్ అయిపోమని బన్నీ ముందే అరవింద్ అంకుల్ తో చెప్పారు.

**సముద్రం బ్యాక్ డ్రాప్ లో మీరు చేసిన ఉప్పెన పెద్ద హిట్. 'తండేల్'లో కూడా సముద్రం బ్యాక్ డ్రాప్ వుంది. కథ విషయంలో ఎలాంటి డిఫరెన్స్ వుంటుంది ?**

నాకు కంప్లీట్ రస్టిక్ ఫోక్ స్టోరీ వున్న సినిమా చేయలనే వుండేది. ఆ కోరిక రంగస్థలంతో తీరింది. అందులో పాటలన్నీ జానపద మూలల్లో నుంచి చేసినట్లుగా వుంటుంది. మళ్ళీ అలాంటి ఫోక్ టచ్ వున్న సినిమా ఉప్పెన. అయితే అందులో కంపోజిషన్ కాస్త సూఫీ స్టయిల్, క్లాస్ మిక్స్ చేసినట్లుగా వుంటుంది. కథలు పరంగా రెండిటికి పొంతనలేదు. 'తండేల్' కూడా అంతే. ఇది ప్యూర్ లవ్ స్టోరీ. పాకిస్తాన్ సరిహద్దులలో చిక్కుకున్న మన మత్స్యకారుల కథ. రియల్ ఇన్సిడెంట్స్ ఆధారంగా రాసుకున్న కథ. ఇప్పటికే మూడు పాటలు విన్నారు. రాబోయే పాటలు కూడా అద్భుతంగా వుంటాయి. నేపథ్య సంగీతం కూడా చాలా ఫ్రెష్ గా వుంటుంది.

**ఈ సినిమాలో మిమ్మల్ని ఎట్రాక్ట్ చేసిన అంశాలు ఏమిటి?**

డైరెక్టర్ చందూ గ్రేట్ విజన్ తో సినిమా తీశాడు. చాలా అద్భుతంగా ప్రజెంట్ చేశాడు. చైతు గారు ఈ సినిమా కోసం చాలా హార్డ్‌వర్క్ చేశారు. ఆయన ట్రాన్స్ఫర్మేషన్, పెర్ఫార్మెన్స్ చాలా సర్ ప్రైజింగ్‌గా వుంటుంది. ఎమోషన్స్ చాలా అద్భుతంగా పండించారు. కొత్త నాగచైతన్యని చూడబోతున్నారు. సాయి పల్లవి అద్భుతమైన నటి. ఇందులో కూడా సాయి పల్లవి పెర్ఫార్మెన్స్ ఎక్స్ ట్రార్డినరీ గా వుంటుంది. కళ్ళతో కూడా పెర్ఫార్మెన్స్ ఇచ్చారు, ఈ ఇద్దరి కెమిస్ట్రీ అదిరిపోయింది. సెకండ్ హాఫ్ లో వచ్చే ఓ సీక్వెన్స్ చాలా అద్భుతంగా వుంటుంది. అది బిగ్ స్క్రీన్ పై చూడాల్సిందే. ఇందులో చాల మంచి యాక్షన్ , బొట్ సీక్వెన్స్ లు




వున్నాయి. ఫైట్ సీక్వెన్స్ లు చాలా బాగా తీశారు. నిర్మాత బన్నీ వాసు గారు, అరవింద్ అంకుల్ చాలా గ్రాండ్ గా సినిమా తీశారు. సినిమా ఖచ్చితంగా పెద్ద విజయం సాధిస్తుందని టీం అంతా చాలా కాన్ఫిడెంట్ గా వున్నాం.

**బుజ్జితల్లి పాట ఎలా పుట్టింది ?**

కథ చెప్పినప్పుడే కొన్ని ట్యూన్స్ వచ్చేస్తాయి. బుజ్జితల్లి ట్యూన్ కూడా అలా వచ్చింది. హమ్ చేస్తూ పియోనో ప్లే చేశాను. ఆ వీడియో చందూ షూట్ చేసి పోస్ట్ చేశాడు. అప్పుడు వచ్చిన ట్యూన్ అది. పాట మధ్యలో అమ్మాయి పేరు వస్తే చాలా అందంగా వుంటుంది. ఈ పాట మధ్యలో కూడా బుజ్జి తల్లి అనే వర్డ్‌కి మంచి ప్లేస్ మెంట్ దొరికింది. పాట రిలీజైన వెంటనే వైరల్ అయి ట్రెండ్ అవ్వడం చాలా ఆనందాన్ని ఇచ్చింది.

## ముగ్గురు భామల మధ్య యశ్



రాక్‌స్టార్ యశ్ ఈ పేరు తెలియని వారుండరు. ప్రస్తుతం ఆయన గీతూ మోహన్ దాస్ దర్శకత్వంలో భారీ కాన్వాయ్‌పై టాక్సిక్ తెరకెక్కుతోన్న సంగతి తెలిసిందే. డ్రగ్స్ మాఫియా నేపథ్యంలో తెరకెక్కుతోన్న చిత్రమిది. ఇప్పటికే రిలీజ్ అయిన యశ్ లుక్ ప్రతీది అంచనాలు పెంచేస్తుంది. కియారా అద్వానీ, నయనతార లాంటి స్టార్ హీరోయిన్లు నటిస్తున్నారు. ఇప్పటికే మూడు షెడ్యూళ్ల షూటింగ్ కూడా పూర్తయింది. తాజాగా సినిమాకి సంబంధించి మరో ఇంట్రెస్టింగ్ అప్‌డేట్ వైరల్ అవుతుంది. బెంగుళూరులో నాల్గవ షెడ్యూల్ కూడా మొదలైనట్లు తెలుస్తోంది.

ఈ షెడ్యూల్‌తో నయనతార, హ్యూమాఖురేషీ, తారా సుతారియా సెట్స్‌లోకి అడుగు పెట్టారట. ముగ్గురిపై కొన్ని కాంబినేషన్ సన్నివేశాలు చిత్రీకరిస్తున్నారట. అయితే వాళ్ల ముగ్గురి మధ్యలో యశ్ ఉన్నాడా? లేదా? అన్నది తెలియాల్సి ఉంది. అలాగే ఇదే షెడ్యూల్ లో యశ్ సహా ప్రధాన తారగణంపై మరికొన్ని కీలక సన్నివేశాలు చిత్రీకరించనున్నారని సమాచారం. నయన్, ఖురేషీ, తార మధ్య వచ్చే ఈ సన్నివేశాలు ఎంతో స్టైలిష్ గా ఉంటాయట. ఇక్కడే మరో క్లారిటీ కూడా వస్తుంది. ఈ సినిమాలో కరీనా కపూర్ కూడా నటిస్తుందనే ప్రచారంలో ఉంది. కానీ హ్యూమా ఖురేషీ ఎంటర్ అయిన నేపథ్యంలో కరీనా చిత్రంలో లేనట్లే కనిపిస్తోంది. వాస్తవానికి కరీనా పేరే ముందుగా తెరపైకి వచ్చింది. కానీ పారితోషికం విషయంలో పొంతన కుదరకపోవడంతో ఆమె తప్పుకుందనే ప్రచారం జరిగింది.

## వరల్డ్ వైడ్‌గా ఫిబ్రవరి 28న 'శబ్దం'



'వైశాలి'తో సూపర్‌హిట్‌ని అందించిన హీరో ఆది పినిశెట్టి, దర్శకుడు అరివళగన్‌లు రెండోసారి మరో ఇంట్రస్టింగ్ సూపర్‌నేచురల్ క్రైమ్ థ్రిల్లర్ 'శబ్దం' కోసం చేతులు కలిపారు. 7జి ఫిల్మ్స్ శివ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఇప్పటికే రిలీజైన ఫస్ట్ లుక్ పోస్టర్ కు మంచి రెస్పాన్స్ వచ్చింది. తాజా మేకర్స్ 'శబ్దం' రిలీజ్ డేట్ ని అనౌన్స్ చేశారు. ఈ చిత్రం ఫిబ్రవరి 28, 2025న తెలుగు, తమిళం, కన్నడ హిందీ భాషలలో ఒకేసారి ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల అవుతుందని మేకర్స్ అఫీషియల్ గా ప్రకటించారు. 'వైశాలి'లో 'వాటర్' హారర్ ఎలిమెంట్ తో అందరినీ ఆకట్టుకున్న దర్శకుడు అరివజగన్ ఈ సినిమాలో 'సౌండ్' అనే సూపర్ నేచురల్ ఫ్యాక్టర్‌గా ఉపయోగించారు. లక్ష్మీ మీనన్ ఈ సినిమాలో హీరోయిన్. సిమ్రాన్, లైలా, రెడిన్ కింగ్స్లీ, ఎంఎస్ భాస్కర్, రాజీవ్ మీనన్ వంటి ప్రముఖ నటులు ఈ చిత్రంలో నటిస్తున్నారు. 7జి ఫిల్మ్స్ శివ తమిళ చిత్ర పరిశ్రమలో 225 కి పైగా చిత్రాలను పంపిణీ చేసి ద్రౌపతి, రుద్ర తాండవం వంటి చిత్రాలను సహ నిర్మాతగా చేయడం ద్వారా ప్రముఖ స్థానాన్ని కలిగి వుంది. ఈ భారీ బడ్జెట్ చిత్రాన్ని నిర్మించడం ద్వారా ఆయన ఇప్పుడు నిర్మాతగా తన ప్రయాణాన్ని ప్రారంభించారు. ఇది ఇప్పటివరకు ఆది కెరీర్‌లో మొదటి భారీ బడ్జెట్ చిత్రం.






## మైత్రీ ద్వారా మరో డైరెక్టర్ బాలీవుడ్

బాలీవుడ్‌లో తెలుగు డైరెక్టర్లు సినిమాలు తీయడం ఎప్పుడో మొదలు పెట్టారు. ఇప్పుడేమీ కొత్తగా చేయడం లేదు. గతంలో రాఘవేంద్రరావు లాంటి సీనియర్ డైరెక్టర్లు సినిమాలు చేశారు. రామ్ గోపాల్ వర్మ బాలీవుడ్ కు వెళ్లి అక్కడ చేసిన హంగామా అంతా ఇంతా కాదు. ఆయన తర్వాత పూరీ జగన్నాథ్ కూడా బాలీవుడ్‌లో తన లక్‌ను చెక్ చేసుకున్నాడు కానీ అదేమీ వర్కవుట్ అవలేదు. ఇక ప్రెజెంట్ జెనరేషన్ డైరెక్టర్లలో సందీప్ రెడ్డి వంగా బాలీవుడ్ కు వెళ్లి అక్కడ సెన్సేషన్స్ క్రియేట్ చేశాడు. తన మొదటి సినిమా అర్జున్ రెడ్డిని బాలీవుడ్ లో కబీర్ సింగ్ పేరిట రీమేక్ చేసి బ్లాక్ బస్టర్ అందుకున్న సందీప్, రెండో సినిమా యానిమల్ తో ఏకంగా రికార్డులు క్రియేట్ చేశాడు. ఆ రెండు సినిమాలతో సందీప్ బాలీవుడ్ లో తనదైన ముద్ర వేసుకున్నాడు. ఇప్పుడు గోపీచంద్ మలినేని కూడా బాలీవుడ్ ఎంట్రీకి రెడీ అయిన సంగతి తెలిసిందే. బాలీవుడ్ సీనియర్ హీరో సన్నీ డియోల్ లీడ్ రోల్ లో రూపొందుతున్న జాత్ సినిమాతో గోపీచంద్ బాలీవుడ్ లోకి అడుగుపెట్టనున్నాడు. ఈ సినిమా ఏప్రిల్ లో రిలీజ్ కానుంది. టాలీవుడ్ అగ్ర నిర్మాణ సంస్థ మైత్రీ మూవీ మేకర్స్ ఈ సినిమాను నిర్మిస్తోంది. గోపీ మైత్రీ బ్యానర్ లో వీర సింహారెడ్డి తీసి బ్లాక్ బస్టర్ అందుకున్నాడు. గోపీకి బాలీవుడ్ ప్రాజెక్టును సెట్ చేసింది మైత్రీ నిర్మాతలే. ఇప్పుడదే నిర్మాతలు మరో డైరెక్టర్ ను కూడా బాలీవుడ్ కు తీసుకెళ్లాలని చూస్తున్నారట. అతను మరెవరో కాదు, మైత్రీ బ్యానర్ లో వాల్తేరు వీరయ్య తీసిన బాబీ కొల్లి. వాల్తేరు వీరయ్య తర్వాత బాబీ తీసిన డాకు మహారాజ్ కూడా మంచి సక్సెస్ అందుకుంది. దీంతో ఇప్పుడు బాబీని బాలీవుడ్ కు తీసుకెళ్లే ప్రయత్నంలో భాగంగా అతనితో ఓ స్క్రిప్ట్ ను రెడీ చేయిస్తున్నారట మైత్రీ నిర్మాతలు. కథ రెడీ అయ్యాకు దానికి తగ్గ బాలీవుడ్ హీరోతో ఆ సినిమాను చేయాలని మైత్రీ నిర్మాతలు భావిస్తున్నారు.

## పెద్ద సౌండ్ చేసే 'భవానీ వార్డ్ 1997' - రాజ్ కందుకూరి

హారర్, సస్పెన్స్, థ్రిల్లర్ కాన్సెప్ట్‌తో 'భవానీ వార్డ్ 1997' చిత్రాన్ని జీడీఆర్ మోషన్ పిక్చర్, విభూ మీడియా సమర్పణలో చంద్రకాంత సోలంకి, జీడీ నరసింహా నిర్మించారు. ఈ మూవీకి జీడీ నరసింహా దర్శకత్వం వహించారు. ఈ చిత్రంలో గాయత్రీ గుప్తా, గణేష్ రెడ్డి, పూజా కేంద్రే, సాయి సతీష్, జబర్దస్త్ అప్పారావు, ఈశ్వర్ బాబు ధూళిపూడి తదితరులు నటించారు. ఈ మూవీ ఫిబ్రవరి 7న రిలీజ్ కాబోతోంది. ఈ క్రమంలో సోమవారం నాడు ప్రీ రిలీజ్ ఈవెంట్‌ను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రముఖ నిర్మాత రాజ్ కందుకూరి ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ ఈవెంట్‌లో.. ప్రముఖ నిర్మాత రాజ్ కందుకూరి మాట్లాడుతూ..లి "భవానీ వార్డ్ 1997' ఈ మూవీ టైటిల్ పోస్టర్‌ను నేనే లాంఛ్ చేశారు. సాయి సతీష్ పిలవడం వల్లే నేను ఇక్కడకు వచ్చాను. సినిమా రిలీజ్ టైం దగ్గర పడుతుంటే టీంకు ఓ టెన్షన్ ఉంటుంది. ఈ సినిమాను ఎంతో కష్టపడి చేశారు. అది వీళ్ల మాటల్లోనే అర్థం అవుతోంది. ఇక ఆడియెన్స్ ఇచ్చే రిజల్ట్ కోసం వీరంతా ఎదురుచూస్తున్నారు. వీళ్ల టెన్షన్ పోగొట్టేందుకు, మోరల్ సపోర్ట్ ఇచ్చేందుకు వచ్చాను. కంటెంట్ ఉన్న సినిమాలే ఇప్పుడు ఆడుతున్నాయి.



ఈ చిత్రంలో కంటెంట్ ఉందని నేను నమ్ముతున్నాను. నాకు హారర్ చిత్రాలంటే చాలా ఇష్టం. ఈ మూవీ పెద్ద హిట్ అవ్వాలని కోరుకుంటున్నాను. చిన్న చిత్రాలే పెద్ద సౌండ్ చేస్తున్నాయి. ఇలాంటి సినిమాలకు మీడియా సపోర్ట్ ఇవ్వాలి. ఫిబ్రవరి 7న రాబోతోన్న ఈ మూవీని అందరూ చూసి సక్సెస్ చేయండి' అని అన్నారు.

Published by **Bodepudi Venkata Subbarao Managing Director** on behalf of Mahanadu Media pvt ltd. **Editor: Marthi Subrahmanyam** Phone: 9705311144